# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 17.11.2024 | 24 క్యారెట్లు 80,215.00 | కిలో వెండి 1,07,000.00 | 32 ℃ | సంపుటి:3 | సంచిక:26

www.vishalabharati.com




# బీఆర్ఎస్ ఖేల్ ఖతం

- ఆ పార్టీకి నూకలు చెల్లాయ్
- వచ్చే ఎన్నికల నాటికి పార్టీ క్లోజ్
- అందుకే కేసీఆర్ బయటకు రావడం లేదు
- బీఆర్ఎస్ పదేళ్ల అభివృద్ధిని ఏడాదిలోనే చేశాం
- ఎక్కడైనా సరే చర్చకు మేము రెడీ
- హైడ్రా, మూసీపై వెనక్కు తగ్గేది లేదు
- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- ఈ నెల 19న వరంగల్‌లో విజయోత్సవ సభ

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీపై సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ పనై పోయిందని.. వచ్చే ఎన్నికల నాటికి ఆ పార్టీ ఉండదన్నారు. ఈ విషయం తెలిసే కేసీఆర్ ఫామ్‌హౌస్ నుంచి బయటకు రావడం లేదన్నారు. మరో నాయకురాలు కవిత లిక్కర్ స్కాంలో అడ్డంగా దొరికిపోయి, జైలుకు వెళ్ళి వచ్చింది.. ఇక ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫార్ములా కార్ రేసు స్కాంలో త్వరలోనే జైలుకు వెళ్తారని.. ఇలా ఆ పార్టీలో నేతలు ఎవరూ కనిపించకుండా

..మిగతా 2 లో

# ఫోన్ ట్యాపింగ్‌లో కొత్త ట్విస్ట్



## వెలుగులోకి కీలక సమాచారం

- విచారణలో దూకుడు పెంచిన పోలీసులు
- మొన్న చిరుమర్తి, నిన్న జైపాల్ యాదవ్, రేపు ఎవరో..?
- 2 గంటల పాటు జైపాల్ యాదవ్‌విచారణ
- తిరుపతన్నది మా సామాజిక వర్గమే
- ఆయనతో నాకు పరిచయముంది
- ఆయనకు నేను రెండు నెంబర్లు ఇచ్చా
- వాళ్ల ఫోన్‌లు ట్యాప్ చేశారేమో.. నాకు తెలీదు
- మీడియాకు స్పష్టం చేసిన జైపాల్ యాదవ్



"తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణను సిట్ వేగవంతం చేసింది. ఇన్నాళ్లూ పోలీసులు, అధికారులను ప్రశ్నించిన దర్యాప్తు బృందం ఇక ప్రజాప్రతినిధుల లింకులపై ఫోకస్ పెట్టింది. మొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను విచారించి కీలక విషయాలు రాబట్టిన అధికారులు.. శనివారం నాడు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను విచారించారు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

దాదాపు రెండు గంటల పాటు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ట్యాపింగ్‌కు సంబంధించి కీలక విషయాలను జైపాల్ యాదవ్ పోలీసులకు వెల్లడించినట్లు చర్చ జరుగుతోంది. అయితే ఈ కేసులో వరుసగా మరికొంత మంది కీలక నేతలను కూడా విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్యేలతో పాటు బీఆర్ఎస్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన పెద్ద తలకాయలను కూడా ఇన్వాల్వ్ చేసే అవకాశముందని సమాచారం.తిరుపతన్నకు రెండు నంబర్లిచ్చా: జైపాల్ యాదవ్‌పోలీసుల విచారణ అనంతరం జైపాల్ యాదవ్ మాట్లాడుతూ.. తిరుపతన్నకు తాను ఇచ్చిన రెండు ఫోన్ నెంబర్లు ట్యాపింగ్ అయ్యాయని.. వివరణ ఇవ్వాలని పోలీసులు నోటీసులు ఇచ్చారని తెలిపారు. రెండు కుటుంబాల మధ్య విభేదాలు ఉండడంతో ఇద్దరి నంబర్స్ తాను తిరుపతన్నకు ఇచ్చినట్లు చెప్పారు. ట్యాపింగ్ చేసిన సంగతి తెలియదని జైపాల్ యాదవ్ పేర్కొన్నారు. ఆ రెండు కాంటాక్ట్‌లకు చెందిన వారికి రాజకీయాలకు సంబంధం లేదన్నారు. "నేను ఓ కుటుంబ వివాదం పరిష్కారం కోసం అడిషనల్ ఎస్పీ

..మిగతా 2 లో

# సినీ నటి కస్తూరి అరెస్ట్

- తెలుగు ప్రజలపై అనుచిత వ్యాఖ్యలు
- పలు సెక్షన్ల కింద కేసు నమోదు
- ఇప్పటికే ముందస్తు బెయిల్ కోసం పిటిషన్
- కోర్టులోనూ చుక్కెదురు.. ఎట్టకేలకు అదుపులోకి..

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

తెలుగు మహిళలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నటి కస్తూరి శంకర్ ఎట్టకేలకు పోలీసులకు పట్టుబడ్డారు. నవంబర్ 3వ తేదీ నుంచి పరారీలో ఉన్న కస్తూరిని.. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో చెన్నై పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను ప్రత్యేక వాహనాల్లో చెన్నైకి తరలిస్తున్నారు. ఈ నెల 3వ తేదీన చెన్నైలో జరిగిన ఓ బ్రాహ్మణ సమాజం సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న కస్తూరి.. వివాదాస్పద వ్యాఖ్యలు



..మిగతా 2 లో

# విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా..?


- న్యాయం అడిగితే.. దాడులు చేస్తారా?
- బాసర ఐఐఐటీలో పరిస్థితి దిగజారుతోంది
- ఏబీవీపీ నాయకుల అరెస్ట్ హేయమైన చర్య
- కేంద్ర మంత్రి బండి సంజయ్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఏబీవీపీ నాయకులపై పోలీసులు, బాసర ఐఐఐటీ సెక్యూరిటీ సిబ్బంది దాడి చేయడం దుర్మార్గమని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. ఆత్మహత్య చేసుకున్న బాసర ఐఐఐటీ విద్యార్థిని స్వాతిప్రియ కుటుంబానికి న్యాయం చేయాలని అడిగితే విచక్షణ రహితంగా దాడి చేయిస్తారా? అని ప్రశ్నించారు. బాసర

..మిగతా 2 లో



# నేటి నుంచి గ్రూప్–3 పరీక్షలు

- 1375 పోస్టులకు 5.36 లక్షల మంది అభ్యర్థుల పోటీ
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- ఆదివారం రెండు పేపర్లు, సోమవారం ఒక పేపర్

..మిగతా 2 లో

# గౌడన్నలకు బైక్‌లు

- మా ప్రభుత్వం గీతకార్మికులకు న్యాయం చేస్తది
- కాటమయ్య రక్షక కవచం ఇప్పటికే పంపిణీ చేశాం
- తాటి చెట్లు చిన్నగా ఉండేలా పరిశోధనలు
- అవి సక్సెస్ అయితే గీత కార్మికులకు కొంత మేలు
- మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక హామీలు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణలోని గీత కార్మికులు రేవంత్ రెడ్డి సర్కార్ మరో గుడ్ న్యూస్ వినిపించింది. ఇప్పటికే కల్లు గీత కార్మికుల రక్షణ కోసం.. కాటమయ్య రక్షక కవచాలను సర్కార్ పంపిణీ చేస్తుండగా ఇప్పుడు వారి కోసం మరో తీపికబురు వినిపించారు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. శనివారం (నవంబర్ 16న) రోజున హుస్నాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో.. గీత కార్మికులకు.. వెనుకబడిన

..మిగతా 2 లో



పేదల ఇళ్లు కూల్చకుంటే

# మూసీ ప్రక్షాళనకు సహకరిస్తా

- అవసరమైతే 3 నెలలు ఇక్కడే ఉంటా
- వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో అధికారం మాదే
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- అంబర్‌పేట్ తులసీరామ్ నగర్‌లో రాత్రి బస


..మిగతా 2 లో

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- ఐదుగురు మావోయిస్టులు మృతి
- ఇద్దరు జవాన్లకు గాయాలు

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు హతమయ్యారు. ఇద్దరు జవాన్లకు గాయాలయ్యాయి. యాంటీ-నక్సలైట్ ఆపరేషన్‌లో ఉన్న భద్రతా బలగాలకు శనివారం ఉదయం 8 గంటల సమయంలో నారాయణపుర్‌లోని అబూజ్‌మాడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు



..మిగతా 2 లో

# గద్దర్ బిడ్డకు సముచిత గౌరవం

- తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్‌పర్సన్ గా నియామకం
- గద్దర్ ను పట్టించుకోని కేసీఆర్ సర్కారు
- అపాయింట్ మెంట్ కూడా ఇవ్వకుండా అవమానం
- అక్కున చేర్చుకున్న కాంగ్రెస్ సర్కారు
- గద్దర్ కుటుంబానికి సముచిత గౌరవం
- కూతురికి గతంలో కంటోన్మెంట్ టికెట్
- తాజాగా ప్రభుత్వంలో కీలక పదవి
- హర్షం వ్యక్తం చేస్తున్న తెలంగాణ వాదులు

..మిగతా 2 లో



vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
17.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## నేటి నుంచి గ్రూప్–3 పరీక్షలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ వ్యాప్తంగా నేడు, రేపు గ్రూప్3 పరీక్షలు నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1401 కేంద్రాల్లో గ్రూప్3 పరీక్షలు జరగనున్నాయి. మొత్తం 1375 పోస్టులకు 5.36 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఖమ్మం జిల్లాలో పరీక్ష కేంద్రాలను అదనపు కలెక్టర్ శ్రీజ పర్యవేక్షించారు. రేపు, ఎల్లుండి రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్3 పరీక్షలు హాజరుకానున్న 5.36 లక్షల మంది అభ్యర్థులు తెలంగాణ వ్యాప్తంగా రేపు, ఎల్లుండి గ్రూప్3 పరీక్షలు జరగనున్నాయి. ఇప్పటికే అధికారులు గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం రెండు పేపర్లు, సోమవారం ఒక పేపర్ కు పరీక్ష నిర్వహించనున్నారు.



## ఫోన్ ట్యాపింగ్‌లో కొత్త ట్విస్ట్

మొదటి పేజీ తరువాయి

తిరుపతన్నను కలిశాను. తిరుపతన్న మా సామాజిక వర్గానికి చెందిన వాడు కావడంతో కుటుంబ వివాదాన్ని ఇద్దరం పరిష్కరించాం. నేను ఇచ్చిన రెండు ఫోన్ నంబర్లు తిరుపతన్న ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు పోలీసులు వివరణ కోరారు. వారు కొన్ని ఆధారాలు ముందు పెట్టి విచారణ చేశారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను. ఎప్పుడు విచారణకు పిలిచినా నేను సహకరిస్తాను. ఈ ఇష్యూ పొలిటికల్‌కు సంబంధం లేదు. తిరుపతన్నతో నాకు వ్యక్తిగత పరిచయం ఉంది'' అని జైపాల్ యాదవ్ స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ నేతల్లో టెన్షన్..ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి పూర్తిస్థాయి అంశాలను బయటకు లాగేందుకు పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. నాడు అదనపు ఎస్పీగా ఉన్న తిరుపతన్నతో ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు పలుమార్లు ఫోన్లు మాట్లాడినట్లు తెలుస్తోంది. అయితే దీని వెనుక ఇంకెవరెవరి పాత్ర ఉంది..? బీఆర్ఎస్ కీలక నేతల ప్రోద్బలం ఉందా..? అన్న వివరాలు సేకరిస్తున్నారు. పార్టీ అధికారంలో ఉండగా జరిగిన ఈ వ్యవహారంలో ఏ క్షణంలో ఏం జరగబోతున్నదనే చర్చ బీఆర్ఎస్ నేతల్లో జోరందుకుంది. ఈ నేపథ్యంలో రేపు ఎవరిని విచారణకు పిలుస్తారోనని బీఆర్ఎస్ నేతల్లో టెన్షన్ పెరుగుతున్న సమాచారం.

## విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా..?


మొదటి పేజీ తరువాయి



ఐఐఐటీ పరిస్థితి రోజురోజుకూ దిగజారుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని మండిపడ్డారు. "విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా? న్యాయమైన డిమాండ్లను ఎందుకు పరిష్కరించడం లేదు. విద్యార్థుల పక్షాన ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేయడం హేయమైన చర్య. బాసర ఐఐఐటీ విద్యార్థి స్వాతి ప్రియ ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి. అరెస్టు చేసిన ఏబీవీపీ నాయకులను తక్షణమే విడుదల చేయాలి. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి'' అని బండి సంజయ్ డిమాండ్ చేశారు. నాలుగు రోజుల క్రితం స్వాతిప్రియ అనే విద్యార్థిని బాసర ఐఐఐటీలో ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. దీనికి నిరసనగా ఏబీవీపీ ఆధ్వర్యంలో శనివారం నాడు ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులు పలువురిని అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో బాసరలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

మొదటి పేజీ తరువాయి



ఎదురుపడ్డారు. జవాన్లపైకి కాల్పులు జరిపారు. వెంటనే స్పందించిన భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. దీంతో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనాస్థలి నుంచి మవోయిస్టుల మృతదేహాలు, భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. గాయపడిన సైనికులను రాయ్‌పుర్‌లోని ఆస్పత్రికి తరలించారు. వారి పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. జవాన్లకు మెరుగైన చికిత్స అందించడం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు బస్తర్ రేంజ్ ఐజీ పీ సుందర్‌రాజ్ వెల్లడించారు. బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్), డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్) సంయుక్తంగా చేపట్టిన ఈ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. సైన్యం, మావోయిస్టుల మధ్య ఇంకా కాల్పులు కొనసాగుతున్నాయి..

## సినీ నటి కస్తూరి అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

చేశారు. తమిళనాడులో స్థిరపడిన తెలుగు వారిపై కస్తూరి అనుచిత వ్యాఖ్యలు చేయటం ఒక్కసారిగా దుమారం రేపింది.300 ఏళ్ల కిందట తమిళనాడులోని అంతఃపుర మహిళలకు తెలుగు వారు సేవచేయడానికి వచ్చారని.. వాళ్లు ఇప్పుడు తమిళులుగా చలామణి అవుతున్నారంటూ కస్తూరి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఎప్పుడో తమిళనాడుకు వచ్చిన బ్రాహ్మణులను తమిళులు కాదని చెప్పేందుకు మీరెవరంటూ ద్రవిడ సిద్ధాంత వాదులపై కస్తూరి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇతరుల ఆస్తులను లూటీ చేయొద్దని.. ఇతరుల భార్యలపై మోజుపడొద్దని.. ఒకరికంటే ఎక్కువ మంది భార్యలను చేసుకోవద్దని బ్రాహ్మణులు చెబుతుండటం వల్లే తమిళనాడులో వారికి వ్యతిరేకంగా ప్రచారం జరుగుతోందంటూ కస్తూరి కీలక వ్యాఖ్యలు చేయటం సంచలనంగా మారింది.అయితే.. కస్తూరి చేసి వివాదాస్పద వ్యాఖ్యలపై ప్రజల నుంచి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తమైంది. తెలుగు, తమిళ ప్రజల మధ్య విభేదాలు పెంచేలా కస్తూరి వ్యాఖ్యలు ఉన్నాయంటూ ప్రజా సంఘాల నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అంతేకాదు.. కస్తూరి వ్యాఖ్యలపై అభ్యతరం వ్యక్తం చేస్తూ.. ఆమెపై పోలీసులకు ఫిర్యాదులు కూడా చేశారు. దీంతో పలు సెక్షన్ల కింద కస్తూరిపై కేసులు నమోదు చేసిన పోలీసులు.. నోటీసులు ఇవ్వడానికి పోయెస్ గార్డెన్‌లోని ఆమె నివాసానికి వెళ్లగా.. తాళం వేసి ఉండటంతో ఫోన్‌లో మాట్లాడేందుకు ప్రయత్నించగా.. ఫోన్ కూడా స్విచ్చాఫ్ చేసుకున్నారు.తనపై కేసు నమోదైనప్పటి నుంచి అజ్ఞాతంలో ఉన్న కస్తూరి.. నవంబర్ 11న ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. అయితే.. కోర్టులోనూ కస్తూరికి చుక్కెదురైంది. నవంబర్ 15న విచారణ చేపట్టిన మద్రాసు న్యాయస్థానం.. బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. కస్తూరి చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికీ విద్వేషాలను రెచ్చగొట్టేవేనని ధర్మాసనం తేల్చిచెప్పింది. తెలుగువారిని తమిళనాడుకు వలస వచ్చిన వారిగా ఎలా అంటారని హైకోర్టు ప్రశ్నించింది. తెలుగు వారు వలస వచ్చిన వారు కాదని.. తమిళనాడు అభివృద్ధిలో కీలక భాగస్వాములని పేర్కొంది. తమిళనాడులో తెలుగువారు, తమిళులను వేరుచేసి చూడలేమని అభిప్రాయపడింది మద్రాసు ధర్మాసనం.

## బీఆర్ఎస్ ఖేల్ ఖతం

మొదటి పేజీ తరువాయి



పోతారని అన్నారు. ఇప్పటికే ఆ పార్టీ మీద ప్రజలు నమ్మకాన్ని కోల్పోయారని, ఇక ఆ నేతలు తట్టా బుట్టా సర్దుకోవడమే మిగిలింది అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగు అవడం తథ్యం అని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. పార్టీ మునిగిపోతుందని తెలిసి కేటీఆర్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వరంగల్ ఉమ్మడి జిల్లా నేతలతో శనివారం నాడు మహేశ్ కుమార్ గౌడ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లపాలన కంటే పదకొండు నెలల్లో మెరుగైన పాలన అందించామని తెలిపారు. బీఆర్ఎస్ పదేళ్ల అభివృద్ధి, తాము ఏడాదిలో చేసిన అభివృద్ధిపై తాము చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చలేకపోయిందని.. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దోచుకుందని ఆరోపించారు.

**హైడ్రా మహత్తర ఆలోచన..**

ప్రతిపక్ష పార్టీగా వ్యవహరించడంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైందన్నారు మహేశ్ కుమార్ గౌడ్. అధికారం కోల్పోయామనే అసహనంతో కేటీఆర్ మాట్లాడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ ఉండదని మహేశ్ కుమార్ గౌడ్ జోస్యం చెప్పారు. పదేళ్లలో బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాల కన్నా ఏడాది వ్యవధిలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఉద్యోగాలే ఎక్కువ అని అన్నారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందని.. మిగితా రాష్ట్రాల్లోనూ తెలంగాణ తరహా పథకాలు కావాలని అడుగుతున్నారని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు. కులగణనతో దేశానికే రూల్ మోడల్‌గా తెలంగాణ నిలుస్తోందన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో బీఆర్ఎస్ నేతలతో చర్చకు సిద్ధమన్నారు. మూసీ పునరుజ్జీవ చేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. హైడ్రా, మూసీ పునరుజ్జీవం ఒక మహోత్తరమైన ఆలోచన అని ప్రశంసించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హైడ్రాను ఆపే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. హైడ్రా అంటే గత బీఆర్ఎస్ పాలనలోని భూ బకాసురులకే భయమని.. హైడ్రాతో పేదలకు ఎలాంటి భయం, ఆందోళన అవసరం లేదన్నారు. అన్ని రకాలుగా ప్రజలను మెప్పించామన్నారు.

**19న వరంగల్‌లో సభ**

కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య పాత్ర పోషించిందని అభిప్రాయపడ్డారు. పోరాటాలకు, చైతన్యానికి వరంగల్ మారు పేరు అని కొనియాడారు. ఈనెల 19న వరంగల్ లో ప్రజాపాలన విజయోత్సవ సభ నిర్వహిస్తామని.. ఈ సభకు 'ఇందిరా మహిళా శక్తి సభ'గా నామకరణం చేశామన్నారు. ఈ సభలో లక్ష మంది మహిళలు పాల్గొంటారని అన్నారు. 11 నెలల ప్రజాపాలనను సీఎం వివరిస్తారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు అనుకున్నారని కానీ కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో భూముల దోపిడీ అంతా ఇంతా కాదని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యా విధానం మారాలనే యంగ్ ఇండియా స్కూళ్లను తీసుకువచ్చామని చెప్పారు. దేశానికి ఆదర్శంగా ఉండేలా వైద్య రంగంలో మార్పులు తీసుకువస్తున్నామని అన్నారు. ప్రతిపక్షాలు బలంగా ఉండాలని కాంగ్రెస్ కోరుకుంటుందని కానీ బీఆర్ఎస్ ఫామ్ హౌస్ కే పరిమితమైందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతిపక్షం కూడా లేకుండా పోయిందని విమర్శించారు.

## గద్దర్ బిడ్డకు సముచిత గౌరవం

- తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్ పర్సన్ గా నియామకం
- గద్దర్ ను పట్టించుకోని కేసీఆర్ సర్కారు
- అపాయింట్ మెంట్ కూడా ఇవ్వకుండా అవమానం
- అక్కున చేర్చుకున్న కాంగ్రెస్ సర్కారు
- గద్దర్ కుటుంబానికి సముచిత గౌరవం
- కూతురికి గతంలో కంటోన్మెంట్ టికెట్
- తాజాగా ప్రభుత్వంలో కీలక పదవి
- హర్షం వ్యక్తం చేస్తున్న తెలంగాణ వాదులు



విశాలభారతి,స్టేట్ బ్యూరో:

గద్దర్ కూతురు వెన్నెలకు రేవంత్ సర్కారు సముచిత స్థానం కలిపింది. తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్ పర్సన్ గా ఆమెను నియమించింది. గతంలో కేసీఆర్ ప్రభుత్వం గద్దర్ ను తీవ్రంగా అవమానించిన విషయం తెలిసిందే. తాజాగా రేవంత్ ఆ కుటుంబానికి తగిన గౌరవం ఇస్తున్నారు. ప్రజా గాయకుడు గద్దర్ కుమార్తెకు రేవంత్ రెడ్డి సర్కార్‌లో సముచిత స్థానం దక్కింది. అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్ టికెట్ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇవ్వగా.. ఇప్పుడు రేవంత్ రెడ్డి సర్కార్‌లో కీలక బాధ్యతలు అప్పగించి.. గద్దర్ కుటుంబానికి ప్రత్యేక గౌరవం ఇచ్చింది. తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్ పర్సన్‌గా డాక్టర్ గమ్మడి వెన్నెలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే.. వెన్నెలకు కేబినెట్ హోదా కల్పించకపోవటం గమనార్హం.

ప్రజా గాయకుడు గద్దర్ కుమార్తె వెన్నెలకు రేవంత్ రెడ్డి సర్కార్ కీలక బాధ్యతలు అప్పగించింది. తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్ పర్సన్‌గా డాక్టర్ గుమ్మడి వి. వెన్నెలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు యువజన పురోగతి, పర్యాటన, సంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ శనివారం (నవంబర్ 16న) రోజున ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో.. గద్దర్ కుమార్తెకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో సముచిత గౌరవం ఇచ్చినట్టయింది. కాగా.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో వెన్నెలకు కంటోన్మెంట్ నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది. కాగా.. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన లాస్య నందిత విజయం సాధించారు. ఆ తర్వాత.. లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించగా.. కంటోన్మెంట్ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో మాత్రం.. వెన్నెలకు కాంగ్రెస్ అవకాశం ఇవ్వలేదు. ఆ సమయంలో.. బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీకి వచ్చిన శ్రీగణేశ్‌కు టికెట్ ఇవ్వగా.. ఆయన విజయం సాధించారు. అయితే.. గద్దర్ చివరి రోజుల్లో కాంగ్రెస్ పార్టీతో తన ప్రయాణాన్ని సాగించారు. ఈ క్రమంలోనే.. రాహుల్ గాంధీతో, రేవంత్ రెడ్డితో ప్రత్యేక అనుబంధం ఏర్పడింది. ఎన్నికలకు కొద్ది రోజులు ముందే గద్దర్ కన్నుమూయగా.. ఆయన అంత్యక్రియలను కాంగ్రెస్ పార్టీనే దగ్గరుండి జరిపించింది. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా గద్దర్ సేవలను, ఆయన పోరాటాన్ని రేవంత్ రెడ్డి ప్రతిసారి స్మరించుకోవటమే కాకుండా.. ఆయన గుర్తుగా నంది అవార్డుల పేరును గద్దర్ అవార్డుగా పేరు మార్చారు. కేవలం గద్దర్ పోరాటాలను స్మరించుకోవటమే కాకుండా.. ఆయన కుటుంబ సభ్యులకు కూడా సముచిత స్థానం కల్పించి గౌరవించుకోవాలని భావించిన ప్రభుత్వం.. ఇప్పుడు వెన్నెలకు సాంస్కృతిక సారథి చైర్ పర్సన్‌గా నియమించింది.కాగా.. తెలంగాణలో ఉన్న కళాకారులందరినీ ఒక్కచోట చేర్చి.. వారితో తెలంగాణ సాంస్కృతిక సారథిని ఏర్పాటు చేసిన గత ప్రభుత్వం.. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వారితో ప్రచారం చేయిస్తూ ఉపాధి కల్పిస్తోంది. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలోనే ఈ సాంస్కృతిక సారథి సంస్థను ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో.. ఈ సాంస్కృతిక సారథికి ఛైర్మన్‌గా మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌గా ఉండగా.. ఆయకు కేబినెట్ హోదా కల్పించారు. అయితే.. ఇప్పుడు గద్దర్ కుమార్తె వెన్నెలను ఛైర్ పర్సన్‌గా నియమించినప్పటికీ.. ఆమెకు కేబినెట్ హోదా మాత్రం ఇవ్వకపోవటం గమనార్హం.

## గౌడన్నలకు బైక్‌లు

మొదటి పేజీ తరువాయి



తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కాటమయ్య రక్షక కవచాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్.. తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికులు చనిపోకుండా ఉండేందుకు.. ఐఐటీ విద్యార్థులు రక్షక కవచాన్ని తయారు చేయగా వాటిని కాటమయ్య రక్షక కవచం పేరుతో రేవంత్ రెడ్డి సర్కార్ పంపిణీ చేస్తోందని మంత్రి చెప్పుకొచ్చారు. గీత కార్మికులకు ద్విచక్రవాహనాలు పంపిణీ చేస్తామన్నారు.ఈ కిట్‌పై క్షేత్ర స్థాయిలో శిక్షణ ఇచ్చే విషయంలో ఎక్కడా జాప్యం జరగకూడదని అధికారులను మంత్రి ఆదేశించారు. అవసరమైతే ప్రభుత్వం ఇచ్చే నిధులతో పాటు ఎమ్మెల్యే నిధులు, పార్లమెంటు సభ్యుని నిధులను కూడా వెచ్చించి పంపిణీ చేస్తామని చెప్పుకొచ్చారు. గీత కార్మికులు వృత్తిలో ఉంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ.. పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని మంత్రి ఆకాంక్షించారు. తాటి చెట్లు ఎత్తుగా ఉండటం వల్ల అసౌకర్యంగా ఉండడం మాట వాస్తవమేనని.. అందుకోసం చెట్లు ఎత్తు తక్కువగా ఉండేలా పరిశోధనలు జరుగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. అయితే.. కాలువలు, చెరువు గట్లపైనా, రోడ్ల పక్కన ఇతర ప్రాంతాల్లో నాటే చెట్లల్లో 50 శాతం తాటి, ఈత చెట్లను నాటాలని మంత్రి పొన్నం తెలిపారు. జన్మదిన సందర్భాలు, శుభకార్యాల సందర్భాల్లో ప్రతి ఒక్కరూ కనీసం 10 మొక్కలు నాటి తమ బాధ్యతను చాటుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. తాటి, ఈత చెట్ల పెంపకానికి గానూ స్థలం ఉంటే బోర్లు వేయించే బాధ్యత కూడా తీసుకుంటానని మంత్రి కీలక ప్రకటన చేశారు. ఈ క్రమంలోనే.. గీత కార్మికులకు సంబంధించి ఏమైనా పాత బకాయిలు ఉన్నట్లయితే విడుదలయ్యేలా చూస్తానని పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

## పేదల ఇళ్లు కూల్చకుంటే మూసీ ప్రక్షాళనకు సహకరిస్తా

- అవసరమైతే 3 నెలలు ఇక్కడే ఉంటా
- వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో అధికారం మాదే
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- అంబర్‌పేట్ తులసీరామ్ నగర్‌లో రాత్రి బస



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

పేదల ఇళ్లను కూల్చబోమని హామీ ఇస్తే.. మూసీ ప్రక్షాళనకు తానే సహకరిస్తానని కేంద్ర బొగ్గు, గణుల శాఖమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీ మూసీ నిద్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు అంబర్ పేట తులసీరామ్ నగర్‌లో రాత్రి బస చేసేందుకు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలను కలిసి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నినా తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీనే అని స్పష్టం చేశారు.

సీఎం పదవి ఎవరిని వరిస్తుంది అనేది అధిష్ఠానం నిర్ణయిస్తుందని, బీజేపీ అధిష్టానం మాటే ఫైనల్ అవుతుందని చెప్పారు. అంతేగాక మా కార్యకర్తల్లో ఎవరికి పదవి వచ్చినా తనకు సంతోషమేనని అన్నారు. ఇక పేదల ఇళ్లను కూల్చబోమని రేవంత్ రెడ్డి హామీ ఇస్తే.. మూసీ ప్రక్షాళనకు తాను సహకరిస్తానని కిషన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ఆయన విసిరిన ఛాలెంజ్ కి కట్టుబడి ఉన్నారా చెప్పాలని, పేదల ఇళ్లు కూలగొట్టకుండా మూసీ ప్రక్షాళన చేస్తానంటే తాను 3 నెలలు అయినా మూసీ వెంట ఉండటానికి సిద్ధమేనని చెప్పారు. అంతేగాక నా ఛాలెంజ్ ను స్వీకరిస్తే.. మూడు నెలలు మూసీ ప్రాంతంలోనే కాపురం పెడతానని కేంద్రమంత్రి సవాల్ విసిరారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
17.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



vishalabharathi Telugu Daily





# కూలీలకు దుప్పట్లు పంపిణీ

- శ్రీ అనంతరామ రైస్ మిల్ యజమాన్యం

దేవరుప్పల విశాల భారతి

కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని శనివారం దేవరుప్పుల మండల కేంద్రంలో పొట్టకూటి కోసం పనికి వచ్చిన పేదవారికి చలికాలం ఇబ్బంది పడుతుండగా వారికి తమ శ్రీ అనంత రామ రైస్ ఇండస్ట్రీస్ లో పని చేస్తున్న 32 మంది బీహార్ వచ్చిన కూలీలకు దుప్పట్లను పంపిణీ చేశారు. దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన శ్రీ అనంత రామ రైస్ ఇండస్ట్రీస్ యాజమాన్యం బుక్క రామయ్యఅనంతలక్ష్మి, బుక్క సత్యనారాయణ, బుక్క శ్రీధర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మనకు కలిగిన దానిలో పేదలకు సహకరించడం వలన, జీవితంలో సంతృప్తికరమైన మనోభావం కలుగుతుందని, మనకు ఏదోరకంగా మేలు కలుగుతుందని, వారికి తోడ్పడిన వారమైతామని అన్నారు.



## డబుల్ బెడ్రూం ఇండ్లను ఆక్రమించుకున్న వారిని ఖాళీ చేపిస్తున్న అధికారులు

దేవరుప్పల విశాల భారతి

తెలంగాణ రాష్ట్ర గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించారు. అవి పూర్తయినా కూడా ఇంతవరకు నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు పంచలేదు. అందులో భాగంగానే దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామంలో నిరుపేదలు డబుల్ బెడ్రూం ఇండ్లలోకి ఎలాంటి అనుమతులు లేకుండా చొరబడగా వారిని డబుల్ బెడ్రూంల నుండి అధికారులు ఖాళీ చేపించారు. గ్రామ సభ ద్వారా ఎంపిక చేసి లబ్ధిదారులకు అందజేస్తామని అధికారులు వారికి నచ్చజెప్పి తక్షణమే ఖాళీ చేయాలని వారికి సూచించారు.



## క్వాలిటీ చికెన్ ను అందించి ప్రజల ఆదరణ పొందాలి

- బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సంతోష్ రెడ్డి

సూర్యాపేట, విశాల భారతి

క్వాలిటీ చికెన్ ను అందించి ప్రజల ఆధరణ పొందినప్పుడు వ్యాపారం అభివృద్ధి చెందుతుందని జిల్లా బీఆర్ఎస్ నాయకులు ముదిరెడ్డి సంతోష్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పాత శ్రీదేవిబార్ వద్ద మిఠాయి పొట్ల పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన క్వాలిటీ చికెన్ హబ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా తమ కాళ్ళపై తాము స్వయం ఉపాధి పొందాలని ఆలోచించి చికెన్ సెంటర్ పెట్టడం అబినందనీయమన్నారు. నాణ్యమైన చికెన్తో పాటు కోడిగుడ్లను అందించే క్వాలిటీ చికెన్ హబ్ సేవలను పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. నిర్వాహకులు చిత్తలూరి నగేష్ మాట్లాడుతూ మా క్వాలిటీ చికెన్ హబ్లో నాణ్యమైన చికెన్ను వివాహాది శుభకార్యాలకు ఆర్డర్లపై అందిస్తామన్నారు. దుకాణ ప్రారంభం సందర్భంగా నెల రోజుల వరకు కిలో చికెన్ కొనుగోలు చేసిన వారికి నాలుగు కోడిగుడ్లు, అరకిలోకు రెండు కోడిగుడ్లు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరబాబు, నాగరాజు, గౌస్, శ్యాం, ఉపేందర్, మధు, వెంకన్న పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఇచ్చిన హామీల మేనిఫెస్టో అమలు చేయాలి

- బీజేపీ

ఆమనగల్లు విశాల భారతి :

భారతీయ జనతా పార్టీ కడ్తాల్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల సంస్థాగత కార్యశాల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు, సంస్థాగత కార్యక్రమాలు, స్థానిక ఎన్నికల ముందస్తు కార్యాచరణ పై మండల ఇన్చార్జి బక్కి కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు విషయంలో విఫలం కావడంతో దానిపై ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాత్లావత్ మన్యా నాయక్, రాష్ట్ర నాయకులు భగీరథ,శంకర్ నాయక్, రెడ్యా నాయక్, జిల్లా నాయకులు సాయి లాల్ నాయక్, లక్ష్మణ్, రాములు,మండల నాయకులు మహేష్ శ్రీశైలం, గడ్డం వెంకటేష్, వెంకటేష్, రాందాస్ కుమార్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ధర్పల్లి యువకునికి గ్రూప్-4 లో ఉద్యోగం

ధర్పల్లి విశాల భారతి



ధర్పల్లి మండల కేంద్రానికి చెందిన మారిపెద్ది రాహుల్ S/o మరిపెద్ది రాజు అనే యువకునికి గ్రూప్ ఫోర్ ఫలితాలు వెలువడిన సందర్భంగా నిజామాబాద్ కలెక్టరేట్ ఎస్సీ కార్పొరేషన్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం రావడం ధర్పల్లి గ్రామానికి ఎంతో గర్వకారణమని గ్రామా ప్రజలు, కుటుంబ సభ్యులు అతనికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ భూములపై అధికారుల నిర్లక్ష్యం వహించవద్దు

- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

ఆర్మూర్, విశాల భారతి

ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న వారిపై ఆర్మూర్ లోని అధికారుల నిర్లక్ష్యం తగదని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని జర్నలిస్ట్ కాలనీలో కబ్జాకు గురైన అసైన్మెంట్ భూమిని శనివారం ఆర్మూర్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూముల భద్రతకు అధికారులు చొరవ తీసుకోవాలని, నిర్లక్ష్యాన్ని విడాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఊరుకునేది లేదని, కబ్జాదారులకు సహకరించి అధికారులపై ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ తాసిల్దార్ గజనాన్, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు, ఆర్మూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ కంచెట్టి గంగాధర్, ఆర్మూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు రెడ్డి, బిజెపి నాయకులు ఆకుల శ్రీనివాస్ , జెస్సు అనిల్ కుమార్, దుగ్గి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

ఆర్మూర్, విశాల భారతి

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులకు గురి కాకుండా సౌకర్యాలు కల్పించాలని నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రం పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి పంట దిగుబడులను అమ్ముకునేందుకు వచ్చిన రైతులకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాల్లోని వరి పంట ధాన్యం దిగుబడులను అమ్ముకొని మద్దతు ధరను పొంది కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంట ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, పెర్కిట్ సొసైటీ చైర్మన్ పెంట బోజారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అజ్జు బాయ్, సొసైటీల అధికారులు, సిబ్బంది, రైతులు ఉన్నారు.



## అయ్యప్ప ఆలయంలో స్వాములకు భిక్ష ఏర్పాటు

ఆర్మూర్, విశాల భారతి

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రఖ్యాతిగాంచిన నవనాథ సిద్ధుల గుట్టపై గల అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ నిర్మాణ కర్త ఆర్మూర్ మున్సిపల్ చైర్పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు అయ్యప్ప ఆలయంలో 41 రోజుల పాటు బీక్ష నిర్వహిస్తామన్నారు. అనంతరం గురుస్వామి నగేష్ శర్మ మాట్లాడారు. అయ్యప్ప స్వామి వారిని ఇంటిపేరుగా మార్చుకున్న గొప్ప భక్తుడు మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య భర్త అయ్యప్ప శ్రీనివాస్ అన్నారు. భవిష్యత్తు రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు వారు అందుకోవాలని గురుస్వామి నగేష్ శర్మ వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు ,కాంగ్రెస్ నాయకులు, అయ్యప్ప స్వాములు, నవనాథ సిద్దుల గుట్ట ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించిన ఎస్పి

సూర్యాపేట, విశాల భారతి

ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు సౌకర్యాలు కల్పించాలని కేంద్రం నిర్వహకులను జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశించినారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరుగుతున్న సందర్భంగా శనివారం జిల్లా ఎస్పీ సంప్రీత్ సింగ్ ఐపీఎస్ సూర్యాపేట రూరల్ పరిధిలో గల గాంధీనగర్ శివారులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులు, అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ధాన్యం తేమను పరిశీలించే పరికరాలను పరిశీలించి తేమశాతం పరిశీలనను రైతులకు అర్థమయ్యేలా వివరించాలని అధికారులకు తెలిపారు. రైతులకు ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వ మద్దతు దర లభించేలా అధికారులు రైతులకు సహకరించాలని కోరారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ప్రతి రైతుకూ ప్రభుత్వం బరోసా కల్పిస్తుందని , ధాన్యం కొనుగోలు విషయంలో ఇతరుల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురికావద్దని కోరారు. ధాన్యం కొనుగోలు విషయంలో సమస్యలు ఉంటే సంభందిత అధికారులకు తెలిపి పరిష్కరించుకోవాలని కోరారు. పుకార్లు నమ్మి ఆందోళన చేయవద్దని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఏవరైనా మోసం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. రైతులు ధాన్యంను రోడ్లపై అరబోయడం వల్ల రాత్రిళ్ళు ధాన్యం కనిపించక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. రోడ్లపై ధాన్యం ఆరబోయవద్దని కోరారు. ఎస్పి వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి, ఎస్ ఐ బాలు నాయక్, ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది ఉన్నారు.

# కాలం మారింది..

- ఉగ్రవాదులు మనల్ని భయపెట్టలేరు
- సొంత గడ్డపైనే భయంతో బతుకుతున్నారు
- ఇప్పుడు ఇండియా సేఫ్
- ప్రధాని నరేంద్ర మోడీ కీలక వ్యాఖ్యలు

విశాలభారతి, నేషనల్బ్యూరో:



ప్రస్తుతం భారత్ సేఫ్ గా ఉందని.. ఉగ్రవాదులు మనల్ని భయపెట్టలేరని ప్రధాని మోడీ అన్నారు. గత ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంకు కోసం పనిచేస్తే తాము మాత్రం ప్రజల భద్రత కోసం పనిచేస్తున్నామని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాకే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించామని పేర్కొన్నారు. శనివారం జరిగిన హిందుస్థాన్ టైమ్స్ లీడర్షిప్ సదస్సులో ప్రధాని కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఉగ్రవాదం, తదితర అంశాలను ప్రస్తావించారు. సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను మోదీ వీక్షించారు. అనంతరం మాట్లాడుతూ.. ''ఆ సమయంలో భారత ప్రజలు సురక్షితంగా లేరని చెప్పేందుకు కొందరు ఉగ్రవాదాన్ని ఉపయోగించేవారు. కానీ కాలం మారింది. ఇప్పుడు ఉగ్రవాదులు వారి సొంతగడ్డపైనే అభద్రతాభావంతో ఉంటున్నారు. భయంభయంగా బతుకుతున్నారు. ఇక, వారు మనల్ని భయపెట్టలేరు'' అని మోదీ అన్నారు. ఈ సందర్భంగా విపక్షాల పై మోదీ విమర్శల వర్షం కురిపించారు. ''ఇప్పుడు ప్రపంచంలోని చాలా దేశాల్లో ఎన్నికల తర్వాత ప్రభుత్వాలు మారుతున్నాయి. కానీ, ఈ దేశ ప్రజలు మమ్మల్ని నమ్మి మూడోసారి అవకాశమిచ్చారు. గత ప్రభుత్వాలు తమ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం పాలసీలను తీసుకొచ్చాయి. ఆ పరిస్థితిని మేం పోగొట్టాం. ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించాం. మా విధానాలతో ప్రజలను ఆశావహ దృక్పథం వైపు నడిపిస్తున్నాం. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే అనే మంత్రంతో మా ప్రభుత్వం ముందుకుసాగుతోంది. ప్రజల కోసం ఎక్కువగా ఖర్చు చేయాలి. ప్రజల కోసం ఎక్కువగా పొదుపు చేయాలనేదే మా విధానం'' అని మోదీ వివరించారు.




## ప్రజా ప్రభుత్వమా నీ చిరునా ఎక్కడ..?

- తెలంగాణ మొత్తం ప్రజాపాలన ఇక్కడ మాత్రం అప్రజా పాలన
- సొంత రాజ్యాంగం, చట్టాలు అమలు చేస్తున్న పంచాయతీ కార్యదర్శి

**కొత్తగూడెం, విశాలభారతి:**

ప్రభుత్వం మారినా పంచాయతీ కార్యదర్శిల తీరు మారడంలేదు,యథేచ్ఛగా నిధులు గోల్‌మాల్ చేస్తున్నారు. దీనికితోడు ఉన్న తాధికారుల అండదండలు పుష్కలంగా ఉండటంతో పదేళ్ల నుంచి అక్రమాలకు అంతులేకుండా పోయింది. ఓ వైపు పంచాయతీల్లో నిధులు లేక ఇక్కట్లు పడుతుంటే, కొన్ని చోట్ల పంచయతీ సిబ్బంది నిధులు గోల్‌మాల్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పరిధిలోని పంచాయతీల్లో మాత్రం సిబ్బంది యథేచ్ఛగా చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం మవుతున్నాయి. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకునేందుకు అందినకాడికి దండుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. చడీచప్పుడు లేకుండా అధికారులే ప్రజల సొమ్మును కాజేస్తున్నట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి. తద్వారా పంచాయతీల సర్వతోముఖాభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తున్న నిధులు పక్కదారి పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి కేటాయిస్తున్న నిధులను మండలంలోని దుగినేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి చేతివాటం చూయించి లక్షల్లో పంచాయతీ సొమ్మును పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపణలు గ్రామంలో వినిపిస్తున్నాయి. సదరు గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ మెయింటెనెన్స్ పేరుతో లక్షల్లో నిధులను ఖర్చు చేయడంలో ఆంతర్యమేంటని అనుమానాలు సైతం వ్యక్తం చేస్తున్నారు. ఆ పంచాయతీ కార్యదర్శి కి సొంత ఊరిలోనే పోస్టింగ్ ఇవ్వడంతో వారి ఇష్టారాజ్యంగా ఆ పంచాయతీనీ తనకు నచ్చినట్టుగా మార్చుకున్నారు. సమయానికి కార్యాలయానికి రాకుండా కాలయాపన చేస్తూ సమయాన్ని వృధా చేస్తూ ఇంటి పన్ను భారత దేశంలో సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే చెల్లిస్తే ఇక్కడ మాత్రం సంవత్సరానికి మూడు సార్లు కట్టాల్సిందే, ఇదే ఇక్కడ చట్టం, ఇది ఈ పంచాయతీ ప్రత్యేకత అని, ఈ విధంగా ప్రజలని వసూళ్లతో ఇబ్బంది పడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సామాన్యుడు ఉండటానికి నిలువ నీడ లేక అప్పో సొప్పో చేసి సొంతింటి కల నెరవేర్చుకోవాలని పర్మిషన్ కొరకు పంచాయతీ అధికారులను కలిస్తే పైసలు ఇస్తేనే పర్మిషన్ ఇస్తాం లేదంటే ఇవ్వమని ముప్పుతిప్పలు పెడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సమాజంలో జర్నలిస్టుల పాత్ర పై వ్యాసరచన పోటీలు

**అనంతగిరి, విశాలభారతి:**

నవంబర్ 16న జాతీయ పత్రిక దినోత్సవ పురస్కరించుకొని అనంతగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సమాజంలో జర్నలిస్టుల పాత్ర అనే అంశంపై హై స్కూల్ విద్యార్థులకు మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గరిడేపల్లి మురళి తెలిపారు.అనంతగిరి మండల వనరుల కార్యాలయంలో వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.మండల పరిధిలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఈ వ్యాసరచనలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.వ్యాసరచనలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులతోపాటు నగదును కూడా అందించినన్నట్లు ఆయన పేర్కొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం వితరణ

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలోని సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో అన్నదాతలు కంచర కుంట్ల రామిరెడ్డి దంపతులు, చెవ్వగొని వెంకటేశం దంపతులు అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలాధారణ చేసిన భక్తులు అదృష్టవంతులు అయ్యప్ప మాలధారణ అందరూ వల్ల అయ్యే పని కాదు స్వామివారి దయవల్ల మీరందరూ అయ్యప్ప మాల వేసి ఇక్కడ దేవాలయంలో ఉంటున్నారంటే ఇక్కడ సాక్షాత్తు శబరిమల నుండి అయ్యప్ప వచ్చి చౌటుప్పల్ లో ఉన్నట్లే అనిపిస్తాది అయ్యప్పలకు అన్నప్రసాద వితరణ చేయడం గొప్ప సంకల్పంతో చేసే పని స్వామివారికి అన్న ప్రసాద వితరణ చేసి భక్తులు ప్రతి ఒక్కరు అయ్యప్ప స్వామి వారి అనుగ్రహం పొంది ఈ చౌటుప్పల పట్టణం దినదిన అభివృద్ధి చెంది ఆ అయ్యప్ప దీవెనలు ఈ చౌటుప్పల పట్టణంపైz ఈ ప్రాంతం పైన ఉండాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నాను. ఈరోజు అన్న ప్రసాద వితరణ చేసిన భక్తులకు స్వామివారి అండదండలు ఎల్లప్పుడు ఉండి సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో భగవంతుడు కల్పించాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్త గురు స్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు,బొబ్బిళ్ళ మురళి గురు స్వామి, తూర్పాటి శంకర్ గురుస్వామి, చింతల సాయిలు, ఉప్పు ఆంజనేయులు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, కంచరకుంట్ల వెంకటరెడ్డి,సుక్క సుదర్శన్, పెద్దగోని రమేష్ గౌడ్, పబ్బు కుమార్,పోలుదాసు నగేష్, బొద్దు రాజేందర్ రెడ్డి, అనుమరాజ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





## సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి

- చలో హైదరాబాద్ కు అధిక సంఖ్యలో తరలి రావాలి

**కోదాడ, విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో నియోజవర్గ ఇన్చార్జి బనాల అబ్రహం మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి మూడు నెలలు గడుస్తున్నా ప్రభుత్వం అమలు చేయక పోవడం దురదృష్టకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో మాట ఇచ్చిన నేటి వరకు అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆధ్వర్యంలో జనవరి 19న తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలను ఏబిసిడిలుగా విభజించాలని జరిగే మహాసభకు గ్రామ, గ్రామాన మాదిగలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ చేపట్టే దాకా మాదిగలు అంతా ఐక్యంగా ఉండి ప్రజలను చైతన్యపరచి ఈనెల 20 నుండి రాష్ట్రవ్యాప్తంగా జరిగే పాదయాత్రలు, సైకిల్ యాత్రలు, ద్విచక్ర వాహన ర్యాలీలో పాల్గొని మాదిగలను ఐక్యం చేసి చైతన్య పరచాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరికంటి అంబేద్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జానయ్య మాదిగ, జిల్లా కార్యదర్శి బొల్లెపొంగు స్వామి, కోదాడ మండల అధ్యక్షులు నారకట్ల ప్రసాద్, చిలుకూరు మండల అధ్యక్షులు కాశయ్య, చింత సైదులు మాదిగ, స్టూడెంట్ ఫెడరేషన్ కోదాడ నియోజకవర్గ నాయకులు పిడమర్తి బాబురావు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రోడ్డుపై ధాన్యం ఆరబోస్తే చర్యలు తప్పవు

- ఎస్ఐ రాజ్ కుమార్

**పినపాక, విశాలభారతి:**

మండల వ్యాప్తంగా ఉన్నటువంటి రైతులు ఆరు కాలం పండించిన వరి ధాన్యం కుప్పలు రోడ్డుపై ఆరపోసి ప్రామాదాలకు కారణం కాకూడదని ఏడూళ్ళల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన పినపాక లో రహదారిపై ఆరబోసిన ధాన్యం కుప్పలను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరు రోడ్డుపై ధాన్యం అరోబోయారదని హెచ్చరించారు. వాహన దారులు కొన్ని సందర్భాల్లో చుసుకొక ధాన్యం కుప్పల పై వాహనం నడిపే ప్రమాదం జరిగే అవకాశలు అధికంగా ఉన్నాయన్నారు. రాత్రీ వేలల్లో వాహన దారులు ఆ ధాన్యం కుప్పలను గ్రహించలేరణని కాబట్టి రైతులెవ్వరు కూడా రోడ్డు పై వరి ధాన్యాన్ని అరోబోయవద్దని ఆయన కోరారు. తమ ప్రాణాలను నమ్ముకొని వారి కుటుంబాలు ఉంటాయన్నారు. ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.



## వేమూరి సత్యనారాయణ సేవలు అభినందనీయ


- తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి

**కోదాడ, విశాలభారతి:**

మండల పరిధిలోని నరసింహా పురం గ్రామంలో శ్రీ కోదండరామ స్వామి తిరు కళ్యాణ మహోత్సవం సందర్భంగా శ్రీ కోదండ రామస్వామి సేవాసమితి సాంస్కృతిక, సామాజిక సేవ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో 14 ఏళ్లుగా వివిధ గ్రామాలలో పేద కుటుంబాలకు చెందిన వృద్ధులకు, మహిళలకు, వికలాంగులకు దాతల సహకారంతో వస్త్ర దాన కార్యక్రమం చేయడం అభినందనీయమని తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా జరిగే కళ్యాణాన్ని పురస్కరించుకొని ఇలా పేదలకు ఉచిత వస్త్రధాన కార్యక్రమం నిర్వహించడమే కాకుండా పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం, అన్యాక్రాంతమైన దేవాలయ భూముల సంరక్షణకై పోరాటం చేయడం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టే వారిని ప్రతి ఒక్కరూ పార్టీలకు, రాజకీయాలకతీతంగా ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు ప్రత్యేకంగా తనను ఆహ్వానించి ఈ కార్యక్రమంలో పాలుపంచుకునే అవకాశం కల్పించిన సత్యనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు వేమూరి సత్యనారాయణ, కసిరెడ్డి శేఖర్ రెడ్డి, వస్త్రధానానికి సహకరించిన దాతలు విద్యా సంస్థల అధినేత నీలా సత్యనారాయణ, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి పాల్గొన్నారు.

## కులగణన సిబ్బంది పారితోషికాన్ని ప్రకటించాలి

**తొర్రూరు, విశాలభారతి:**



రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 6 నుండి ప్రారంభించిన కుల గణన సర్వే లో విధులు నిర్వహిస్తున్న ఎన్యుమారేటర్లు, సూపర్వైజర్, సిబ్బందికి పారితోషికం విషయంలో ప్రభుత్వం స్పష్టమైన జీవో విడుదల చేసి సిబ్బందికి న్యాయం చేయాలని ఎస్టియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధకరాచారి డిమాండ్ చేశారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కుల గణన సర్వేలో పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వం పారితోషకం విషయంలో నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు సర్వే ప్రారంభమై పది రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు సిబ్బందికి పారితోషకం ఏ విధంగా ఇస్తారో, ఎంత ఇస్తారో జీవో రూపంలో విడుదల చేయకపోవడం శోచనీయం అన్నారు, ఎలక్షన్ డ్యూటీ లో పాల్గొన్న ఉద్యోగులకు స్పష్టమైన జీవోతోపాటు వారి పారితోషకాన్ని ప్రకటిస్తారని కానీ ప్రభుత్వం చేపట్టిన కులగణన విషయంలో ఇప్పటివరకు ఎటువంటి జీవోను విడుదల చేయకపోవడం సరికాదు అన్నారు. గతంలో ప్రభుత్వాలు నిర్వహించిన సర్వేలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల హోదాను బట్టి పారితోషికాన్ని నిర్ణయిస్తూ ముందే జీవో విడుదల చేసేదని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్ రెడ్డిల ఉపాధ్యక్షుడు తండాల చంద్రప్రకాష్ గౌడ్ , రవి, రాజు, రాజేశ్వర్, తదితర లు పాల్గొన్నారు.



## 30 యేళ్ళుగా మాలలపై జరుగుతున్న దాడిని అడ్డుకుంటాం

- మాల సింహగర్జనతో మాలల సత్తాను చూపెడుతాం
- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో-చైర్మన్ మేక వెంకన్న

**సూర్యాపేట, విశాల భారతి**

గత 30 యేళ్ళుగా మాలలపై జరుగుతున్న దాడులు, మాటల తూటాలను అడ్డుకుంటామని డిసెంబర్ 1న హైద్రాబాద్ లోని జింకనగ్రౌండ్స్ లో 20లక్షల మంది మాలలతో సింహగర్జన నిర్వహిస్తున్నామని, ఈ సింహగర్జనతో రాష్ట్రంలో మాలల సత్తా చూపెడుతామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కోచైర్మన్, సూర్యాపేట జిల్లా ఇంచార్జి మేక వెంకన్న అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక రైతుబజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద డిసెంబర్ 1న జరిగే సింహర్జన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని మాల సంఘాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి మాలల రక్షణకు వారి హక్కుల సాధనకు ఈ సింహగర్జనతో హైద్రాబాద్ ను దిగ్బంధనం చేస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి చైర్మన్ చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సభకు మాల ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ వెంకటస్వామి, నాగరాజు, మేడి సత్యంతో పాటు ఇతర మాల ప్రజా ప్రతినిదులు హాజరవుతారని అన్నారు. సూర్యాపేట జిల్లా నుంచి 20బస్సుల్లో ప్రతి మాల కులస్తుడు సింహగర్జనకు వచ్చేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. డిసెంబర్ 1న హైద్రాబాద్లో జరిగే మాల సింహగర్జన సభకు మాలలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి రాష్ట్ర కోచైర్మన్ తాళ్ళపల్లి రవి, సోషల్ మీడియా కన్వీనర్ నాగటి జోసఫ్, జిల్లా కన్వీనర్ చందాదాస్, మద్దూరి కుమార్, మహిళా కోకన్వీనర్ గాజుల రాంబాయమ్మ, వలమల్ల ప్రకాష్, నాయకులు అనుములపురి రామకృష్ణ, బొల్లెద్దు మహేందర్, అనుములపురి బోస్, కూరపాటి విజయ్, చింతమల్ల జ్యోతి, చెవుల రమణ, గండమల్ల విజయ్కుమార్, కట్ల విజయ్కుమార్ తదితరులు ఉన్నారు.

## ఏఎన్ఎంలను ఇబ్బందులకు గురి చేస్తున్న హిమబిందు

- వైద్య అధికారికి డాక్టర్ నిశాంత్ రావు కి సమ్మె నోటీసు అందజేత

**మణుగూరు, విశాలభారతి:**



మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పనిచేస్తున్న మహిళా ఏఎన్ఎంలపై బండారిగూడెం వెల్నెస్ సెంటర్ నందు పనిచేస్తున్న ఎం. హిమబిందు (ఎం ఎల్ హెచ్ పి) చిన్న చూపుతో సిబ్బంది అందరితో తరచూ గొడవ పడడం ఆరోగ్య కార్యకర్తలు పదిమందికి ఆర్టిఐ సమాచార హక్కు చట్టం వేయించడం చేశారు. డాక్టర్ కుర్చీలో కూర్చొని నేనే డాక్టర్ ని సవాల్ విసరడం చేసింది ఇలా చేయడంతో పై అధికారులకు తెలియజేయడంతో వారు అడగటంతో తానంతట తానే రిజైన్ చేసింది ఇప్పుడు మరల అదే సెంటర్ నందు పనిచేయుటకు ఉత్తర్వులు తెచ్చుకుంది ఇలా చేయడం వలన సిబ్బంది మనసుపెట్టి విధులు నిర్వర్తించలేకపోతున్నారు అని తెలిపారు. మరల ఇంకేం గొడవలు తెస్తుందో అని అంత భయంతో ఉంటున్నారు ఆర్టిఏ వేసిన వ్యక్తి తెలియదని చెప్పి మరలా ఆమె అతనితో పై అధికారుల వద్దకు ఉద్యోగం కావాలని వెళ్తున్న ఏటువంటి చర్యలు తీసుకోకుండా మరల సెంటర్లో పని చేయుటకు ఉత్తర్వులు ఇవ్వడం సమంజసం కాదు రెండు రోజుల్లో ఆమెను వేరే ప్రాంతానికి పంపించకపోతే ఈ నెల 18 నుండి నుండి సిబ్బంది అంత విధులు బహిష్కరించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట సమ్మెకు కూర్చుంటామని హెచ్చరించారు. వైద్య అధికారికి డాక్టర్ నిశాంత్ రావు కి సమ్మె నోటీసు అందజేసారు.



## గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

**సూర్యాపేట, విశాలభారతి**

సూర్యాపేట జిల్లా గ్రంధాలయ సంస్థ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం వివిధ పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులకు పర్యావరణం పై ప్లాస్టిక్ ప్రభావం అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి బాలమ్మ, ఉమ్మడి జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఎం. ఎస్.శ్రవణ్ కుమార్, గ్రంథాలయ అధికారి వడ్డే శ్యాంసుందర్ రెడ్డి, లైబ్రేరియన్ యం. వి. రంగారావు, కె. విజయభాస్కర్, పి .సృజన ఉపాధ్యాయులు చారి, సుమతి జిల్లా పరిషత్ బాలుర పాఠశాల లో సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జి వి, గవిశ్వజ్ఞ చారి పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
17.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## రామ్మూర్తి నాయుడు మృతిపట్ల సంతాపం

విశాలభారతి ఆమనగల్లు:

ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు మృతి పట్ల టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి, కల్వకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి అండే కార్ యాదిలాల్ సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రాగాఢ సానుభూతిని ప్రకటించారు. ప్రజల సంక్షేమం కోసం రామ్మూర్తి నాయుడు చేసిన కృషి చిరస్మరణీయమని యాదిలాల్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా చంద్రగిరి నియోజకవర్గానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివి అన్నారు.



## న్యూ షిఫ్ట్ డిజైర్ కారు ఆవిష్కరణ

డోర్నకల్, విశాలభారతి:

మరిపెడ మారుతి సుజుకి షోరూంలో నేడు న్యూ షిఫ్ట్ డిజైర్ కారు ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నూకల అభినవ్ రెడ్డి పాల్గొని, కొత్త డిజైర్ కారును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అభినవ్ రెడ్డి మాట్లాడుతూ, మారుతి సుజుకి కార్లకు భారతదేశంలో ఎంతో ఆదరణ ఉందని, న్యూ షిఫ్ట్ డిజైర్ కారు కూడా అదే విజయాన్ని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కారు అత్యాధునిక సాంకేతికతతో, అద్భుతమైన డిజైన్ తో, చూపరులను కనువిందు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంలాల్, అంబరీష్, అశోక్, స్నేహ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో గ్రూప్ 3 రాత పరీక్ష
## కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

- పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు గంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి
- పరీక్షా కేంద్రం అడ్రస్ ను ముందుగానే చూసుకోవాలి
- నిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రానికి రావాలి
- ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు వెంట తెచ్చుకోవద్దు
- సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్



సూర్యాపేట, విశాల భారతి

ఆదివారం, సోమవారం రెండు రోజులు పాటు జరిగే గ్రూప్3 రాత పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ పటిష్ట భద్రతా, బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట పట్టణంలో 30, కోదాడ పట్టణంలో 20 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని, ఈ కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు మూసి వేయాలని, పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుంపులుగా చెరవద్దని కోరారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి లేదని అన్నారు. కాళ్లకు షూ వేసుకోవద్దని,పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు. ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వాహనాలు వేగంగా నడపవద్దని అన్నారు. ముందుగా బయలుదేరి ఎలాంటి వత్తిడి లేకుండా పరీక్షా వ్రాయాలని అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపినారు.

# సమానత్వాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం హరించి వేస్తుంది

- రాష్ట్రంలో ప్రజలు ఆశించినంతగా లేని కాంగ్రెస్ పరిపాలన
- ప్రజల పక్షాన నిలబడి పాలకులను ప్రశ్నించేది ఎర్రజెండానే
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి



సూర్యాపేట, విశాల భారతి

రాజ్యాంగం ద్వారా ప్రజలందరికీ కలిగిన సమాన హక్కులను, సమాన విలువలను, సమానత్వాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం హరించి వేస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంవీఎన్ భవన్లో జరిగిన సిపిఎం టూ టౌన్ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య వైశామ్యాలు సృష్టిస్తూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన సమానత్వాన్ని హరించి వేస్తుందని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో మైనార్టీలు, దళితులు, మహిళలపై దాడులు పెరిగాయని పేర్కొన్నారు. మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకుంటున్న బిజెపి ప్రజల సంపదను దోచి సంపన్నులకు కట్టబెడుతుందని అన్నారు. ప్రజల సంపదను దోచుకునే వారిని ఎదిరించి ప్రజల పక్షాన పోరాటం చేసేది ఎర్రజెండా తప్ప మరో జెండా లేదని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశించిన విధంగా పరిపాలన చేయడం లేదని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఉచిత బస్సు మినహా ఏ పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. రైతాంగానికి రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి నేటికీ సక్రమంగా అమలు చేయలేదని పేర్కొన్నారు. రుణమాఫీ కోసం 30 వేల కోట్లు ఇస్తామని ప్రకటించి 18000 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుందని విమర్శించారు. రైతులు పండించిన పంటకు బోనస్ ప్రకటిస్తామని చెప్పి మాట తప్పి సన్న వడ్లకు మాత్రమే బోనసిస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ఇస్తానన్న 2500 ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో స్కీం వర్కర్లు వేతనాలు పెంచాలని పోరాటం చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో జాప్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. పట్టణ ప్రాంతాలలో ప్రజలకు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పట్టణ ప్రాంత పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డు లేక సంక్షేమ పథకాలు సక్రమంగా పొందలేకపోతున్నారని తెలిపారు. విద్యా వైద్యాన్ని ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిపించి అందరికీ అందుబాటులోకి తేవాలని పిలుపునిచ్చారు. నయా పైసా ఖర్చు లేకుండా పేదలందరికీ మెరుగైన వైద్యాన్ని అందించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్రంలో మాదిరిగా అందరికీ విద్య ఇండ్లు ఇళ్ల స్థలాలు పెన్షన్స్ వంటి పథకాలను రాష్ట్రస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలు, ప్రజల సమస్యలపై నికరంగా పోరాటాలు నిర్వహించేది ఎర్రజెండా తప్ప మరో పార్టీ లేదని అన్నారు. ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీని ప్రతి ఒక్కరూ ఆదరించాలని పిలుపునిచ్చారు. మహాసభ ప్రారంభ సూచికగా ఎర్రజెండాను సిపిఎం సీనియర్ నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం టూ టౌన్ కమిటీ సభ్యులు బోళ్ల వెంకటరెడ్డి పిండిగ నాగమణిల అధ్యక్ష వర్గంగా జరిగిన ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరిరావు,కోట గోపి,మట్టి పెల్లి సైదులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల రజిత సిపిఎం టూ టౌన్ కార్యదర్శి బత్తుల వెంకన్న టౌన్ కమిటీ సభ్యులు ఉయ్యాల నగేష్,మోకర్ల వెంకన్న, మండల్ రెడ్డి వెంకట్ రెడ్డి,కామ్రేడ్ శ్రీనివాస్,కోట సృజన నాయకులు బోళ్ల సోమిరెడ్డి, ఇరుగు వెంకటయ్య,జహీర్ సాబ్, హఫీజ్ బాబు,చిత్రం భద్రమ్మ,సురేష్, రమణ శంబయ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలోకి చేరిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ముత్యాల సునీల్ కుమార్

బాల్కొండ,విశాలభారతి

భీమ్‌గల్ మండలం బడా భీంగల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపి నాయకులు బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సునీల్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాగుల మోహన్, నేల రాజన్న, బీజేపీ సీనియర్ నాయకులు సూళ్ళ బోజన్న, వార్డు మెంబర్ ముచ్కూర్ నరేష్, రాగుల కిషన్, మల్లెల అంజయ్య,కోలి రవి,వడ్ల అంజి,రాగుల హరీష్, రాగుల రాజేందర్,రాగుల గంగ నర్సయ్య,పల్లె చిన్నా రెడ్డి,రమేష్,ఆకుల అంజయ్య,రాజ గంగయ్య,రఘు తదితరులు ఉన్నారు. ముఖ్యమంత్రి ప్రజా పాలనకు ఆకర్షితులై, బాల్కొండ నియోజకవర్గంలో ముత్యాల సునీల్ కుమార్ చేసే అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు చేరిన వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్,కన్నె సురేందర్,పిట్ల శ్రీనివాస్,శ్రీధర్ గౌడ్,మహేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయాల వద్ద రాజకీయాలు మానుకోండి

- ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి సూచించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి



బాల్కొండ, విశాల భారతి

ఆలయాల వద్ద రాజకీయాలు మానుకోండని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి సూచించారు. భీమ్‌గల్ లింబాద్రి రథోత్సవం రోజున ఎమ్మెల్యే వేముల చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ రథోత్సవనికి భక్తులు అధికంగా రావడం, కొంత మంది భక్తులు రథోత్సవం చూడాలనే తొందరలో వాహనాలను రోడ్డుకి ఇరువైపులా నిలపడం, మరికొందరు వ్రాంగ్ రూట్లో రావడం ద్వారా ట్రాఫిక్ జామ్ అవడం జరిగిందని అన్నారు. రథం జరిగే సమయంలో పోలీసులు ఎక్కువ మంది గుట్టపైకి వెళ్లడం వల్ల ఈ సమస్య సంభవించిందని భావిస్తున్నామని తెలిపారు. కానీ కాంగ్రెస్ నాయకులను గుట్టపైకి పంపి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిని మాత్రమే అపరు అని భగవంతుని దగ్గర మాట్లాడటం తగదని అన్నారు. వాస్తవానికి టీజీఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్,నేను, బాల్కొండ ఇంచార్జీ ముత్యాల సునీల్ కుమార్ మేము కూడా దాదాపు 2 కిలోమీటర్లు నడిచి వెళ్ళమని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి తెలుసుకుంటే బాగుంటుందని అన్నారు. దేవుని కోసం మనం వెళ్ళాలి కానీ మన కోసం దేవుడు ఆగడని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని కోరారు.ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలో పస లేదని,బహుశా అధికారం కోల్పోయిన తర్వాత వచ్చిన మొదటి జాతర కాబట్టి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఇబ్బంది పడ్డరేమో,భవిష్యత్తులో కూడా మీకు ఇదే ఇబ్బంది వుంటుందని, రాబోయే 4సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం వుంటుంది కాబట్టి ఈ సమస్య తప్పదని తెలిపారు.ఆలయాల వద్ద రాజకీయాలు మాట్లాడి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి తన విలువలను తగ్గించుకోవద్దని, భవిష్యత్తులోనైన ఆలయాల వద్ద వాస్తవాలు మాట్లాడాలని సూచించారు.



## బురహాన్ పురం లో చెలరేగిన దొంగలు

మరిపెడ, విశాల భారతి:

బురాన్‌పురం గ్రామంలో దొంగల బెడద మహమ్మారిలా విజృంభిస్తోంది! పెద్ద బోయిన ఐలమల్లు ఇంట్లో దొంగతనం జరిగి, గ్రామస్తుల గుండెల్లో గుబులు రేపుతోంది. లింగయ్య అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులతో సహా మధ్యాహ్నం 12:30 గంటలకు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లారు. సాయంత్రం 5:30 గంటలకు తిరిగి వచ్చేసరికి, ఇంటి తాళాలు పగలగొట్టబడి, బీరువాలోని ఎనిమిది తులాల బంగారపు హారం, ఐదు వేల రూపాయల నగదు మాయమైపోయాయి. దీంతో లింగయ్య హతాశుడై, మరిపెడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ఎస్సై సతీష్, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలాన్ని సిఐ, ఎస్సై, క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ టీం సందర్శించి ఆధారాలు సేకరించారు. ఈ సంఘటనతో గ్రామంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. దొంగలను వెంటనే పట్టుకోవాలని, చోరీకి గురైన వస్తువులను తిరిగి ఇప్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు త్వరలోనే దొంగలను పట్టుకుంటారని, ప్రజలు భయపడవద్దని సిఐ హామీ ఇచ్చారు.



## మంత్రి జూపల్లి,
## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

బాల్కొండ, విశాల భారతి

బాల్కొండ నియోజకవర్గానికి చెందిన మండల అధ్యక్షులు, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణా రావు ,మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని హైదరాబాద్ లోని సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మండల అధ్యక్షులకు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భీమ్‌గల్ మండల అధ్యక్షుడు బొదిరే స్వామి, మెండోరా మండల అధ్యక్షుడు ముత్యం రెడ్డి, వేల్పూర్ మండల అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి,బాల్కొండ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,కమ్మర్ పల్లి మండల అధ్యక్షుడు సుంకేట రవి,ముప్కాల్ మండల అధ్యక్షుడు ముత్యం రెడ్డి పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లో చేరిన చెంగల్ మాజీ సర్పంచ్ గంగారెడ్డి

బాల్కొండ, విశాల భారతి

భీమ్‌గల్ మండలం చెంగల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కట్కం గంగారెడ్డి శనివారం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనకు ఆకర్షితులై,బాల్కొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని గంగారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన గంగారెడ్డికి హృదయ పూర్వకంగా పార్టీలోకి స్వాగతం పలుకుతున్నాని ఇంచార్జ్ సునీల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జె.జె నర్సయ్య,రమేష్, అనంతరావు, కన్నె సురేందర్,బొజ గౌడ్,చరణ్ గౌడ్, జితేందర్,జీవన్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన ఆనంద్ కుమార్

కల్వకుర్తి, విశాల భారతి

పట్టణంలోని 20వ వార్డులో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను శనివారం మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆనంద్ కుమార్ పరిశీలించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన నిధులతో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. పనులు నాణ్యతగా, త్వరితగతిన చేపట్టాలని కాంట్రాక్టర్కు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీమ్మల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ చిన్న, నాయకులు చిత్తరి శ్రీను, సంతు యాదవ్, కరణ్, సైదులు యాదవ్, శివ, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
17.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




# అండర్19కు గీతం విద్యార్థి ధనుష్ ఎంపిక

- **కూచ్ బెహార్ ట్రోఫీ 2024-25కు రాష్ట్ర క్రికెట్ జట్టులో స్థానం**

**పటాన్ చెరు,విశాలభారతి**

గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్ బీటెక్ (సీఎస్ఈ) ద్వితీయ సంవత్సరం విద్యార్థి అన్నెం దేవి ధనుష్ ప్రతిష్టాత్మకమైన కూచ్ బెహార్ ట్రోఫీ202425 సీజన్ లో పాల్గొనేందుకు అండర్19 ఆంధ్ర రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. దేవి ధనుష్, ప్రతిభావంతులైన కుడి చేతివాటం (రైట్ హ్యాండ్) బ్యాట్స్ మన్. దాదాపు తొమ్మిదేళ్లుగా తన క్రికెట్ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ, ప్రస్తుతం హైదరాబాద్ లోని ప్రఖ్యాత ఎం.ఎస్.కే. ప్రసాద్ అంతర్జాతీయ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. ధనుష్ అంకితభావం, కృషి ఫలించి, రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఇటీవలి అండర్19 జిల్లా మ్యాచ్ లలో ధనుష్ అసాధారణమైన ప్రతిభను కనబరిచి, కృష్ణా జిల్లా తరఫున అత్యధిక పరుగులు చేశాడు. గీతం విశ్వవిద్యాలయం నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ గస్టో202324లో ఉత్తమ బ్యాట్స్ మెన్ అవార్డును పొందాడు. అండర్14 రాష్ట్ర స్థాయి ప్రాబబుల్స్ లో ఆకట్టుకునే ప్రదర్శన చేసి, అండర్16 జోనల్ మ్యాచ్ లకు చేరుకోవడం, క్రీడలో ధనుష్ సామర్థ్యాన్ని మరింత పెంచింది. ధనుష్ విజయాలను విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు ప్రసంశించారు. గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, క్రీడలుఎన్.సీ.సీ. డైరెక్టర్ డాక్టర్ విజయ్ కుమార్ ఉపాధ్యాయ్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.నారాయణరావు చౌదరి, మేనేజర్ కే.వీ. తపస్వి తదితరులు, ధనుష్ మరిన్ని విజయాలను సాధించాలని అభిలషించారు.




# సూర్యనగర్ ఈస్ట్ నుండి పద్మాలయ నగర్ కాలనీ

- **సిసి రోడ్డు పనులు ప్రారంభం**
- **మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్**

**ఎల్బీనగర్ ,విశాలభారతి:**

హయత్ నగర్ డివిజన్ లో సూర్య నగర్ (ఈస్ట్) కాలనీ రోడ్ నెంబర్ 5 నుండి పద్మాలయ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 8 వరకు జిహెచ్ఎంసి నిధుల నుండి కోటి నలభై లక్షల నిధులచే సిసి రోడ్ పనులును మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, కార్పొరేటర్ కల్లెం నవ జీవన్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూర్య నగర్ పద్మాలయ కాలనీ అధ్యక్ష కార్యదర్శులు యాదగిరి గౌడ్, జి నరసింహులు, యాదయ్య,ఎస్ శేఖర్, ఎస్ విజయ్ కుమార్, జి శంకర్ కరుణాకర్ రెడ్డి, బాలకృష్ణ, రవీందర్ రెడ్డి ,నరసింహ ,వీరారెడ్డి , ఆర్ సంతోష్ ,భగవంతు రెడ్డి, యాదగిరి గౌడ్, భూపాల్ రెడ్డి ,వి శంకర్ ,శ్రీనివాస్ రెడ్డి ,ఎం కిరణ్ మాధవ రెడ్డి ,డి నరసయ్య, రాజేంద్రప్రసాద్, రాహుల్, నవీన్, వి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# డివిజన్ సమస్యలపై జిహెచ్ఎంసి అధికారులతో సమీక్ష సమావేశం

**నాచారం,విశాలభారతి:**

నాచారం డివిజన్లోని పలు భూగర్భ డ్రైనేజీ మరియు మంచినీటి సమస్యలపై నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేకర్ జలమండలి జిఎం సంతోష్ సమీక్షించడం జరిగింది. ప్రధానంగా కొన్ని సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు భూగర్భ డ్రైనేజీ సరిగ్గా లేకపోవడం వల్ల ఆగిపోయాయని తక్షణమే అలాంటి వాటికి నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. భవాని నగర్ స్ట్రీట్ నెంబర్ 3 మరియు విసటీ కాలనీలోని ఒక వీధి లో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరై శంకుస్థాపన కూడా చేయడం జరిగింది భూగర్భ డ్రైనేజీ సమస్యల వల్ల రోడ్డు పనులు చేపట్ట లేకపోతున్నాము. కావున తక్షణమే ఈ రెండు వీధుల్లోని భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలని జలమండలి జనరల్ మేనేజర్ సంతోష్ కోరడమైనది



# అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే

**కాప్రా,విశాలభారతి:**

ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని కమలా నగర్ లో గల అయ్యప్ప ఆలయం వద్ద నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజ మరియు అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో ఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.

## గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పాలకీడు, విశాలభారతి:**




మండల కేంద్రంలో నవంబర్ 17 ఆదివారం నాడు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుంది అని పాలకీడు విద్యుత్ ఏఈ పందిరి శ్రీనివాస్ అన్నారు. మండలం పరిధిలోని జానపహాడ్, పాలకీడు, మరియు అలింగాపురం సబ్ స్టేషన్ల పరిధిలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది. రావిపహాడ్, ఎల్లాపురం, మరియు రాఘవాపురం గ్రామాలలో 11 కేవి లైన్ కిందకు వచ్చునట్లు తొలగించుటకు ఈ అంతరాయం ఉంటుంది అని ప్రజలు సహకరించాలని కోరారు.

# ప్రీ మెచ్యూరిటీ పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవాలి

- **మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ వైద్యులు**
- **ఘనంగా మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్స్‌లో ప్రీమెచ్యూరిటీ డే 2024 నిర్వహణ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**



కార్యక్రమంలో పాల్గొన్న మెడికవర్ హాస్పిటల్ వైద్యుల



ప్రీ మెచ్యూరిటీ బేబీ తల్లిదండ్రులతో కలిసి పాల్గొన్న హాస్పిటల్ వైద్య బృందం.

నెలలు నిండకుండానే పుట్టిన పిల్లలని ఎదిగే క్రమంలో కంటికి రెప్పలాగా కాపాడుకోవాలని మెడికవర్ ఉమన్ అండ్ చైల్డ్ హాస్పిటల్స్ వైద్యులు పేర్కొన్నారు. శనివారం హైటెక్ సిటీలోని మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్స్ "సెలబ్రేటింగ్ టైనీ మిరాకల్స్ ప్రీమేచ్యూరిటీ డే 2024" అనే ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించింది. ప్రీటర్మ్ బేబీల జీవితాల్లోని ఆశ్చర్యకర ప్రయాణాలను గౌరవిస్తూ,వైద్య నిపుణులు,తల్లిదండ్రులు, సమాజాన్ని ఒకచోట చేర్చి సీనియర్ నియోనాటాలజిస్టు డాక్టర్ పరిగే రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెడికవర్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హరికృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ఆసుపత్రి నియోనేటల్ కేర్ అభివృద్ధిపై తన అభిప్రాయాలను వెల్లడించారు.ప్రీటర్మ్ బేబీల తల్లిదండ్రులు ఆహ్వానించి వెల్కమ్ బ్యాక్" ద్వారా వారి అనుభవాలను తెలియచేస్తూ హాస్పిటల్స్ డాక్టర్స్ వారి కుటుంభంలో ఎంత ఆనందాన్నినింపారో తెలియచేస్తూ ఆసుపత్రి వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.తద్వారా మరొక్కసారి కుటుంబాల చిరునవ్వులు చిందించే "ఇన్స్టంట్ ఫోటో ఫ్రేమ్ కార్నర్" ఏర్పాటు చేశారు.వారి కుటుంబాలు తమ బిడ్డలతో వైద్య బృందంతో ఉన్న మధుర జ్ఞాపకాలను ఫోటోలుగా ముద్రించుకొని సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ ఫోటోలు "మిరాకల్స్ ఎట్ మెడికవర్" అనే థీమ్‌కి నిలువెత్తు ప్రమాణాలుగా నిలిచాయి. కార్యక్రమంలో హృదయాన్ని హత్తుకునే మరో ప్రధాన ఆకర్షణగా "ఫుట్‌ప్రింట్స్ ఆఫ్ కరేజ్" వాల్‌ను ఆవిష్కరించారు.చిన్న పాద ముద్రలు,వారి పేర్లు, పుట్టిన తేదీలతో అలంకరించిన ఈ వాల్ మెడికవర్ నియోనేటల్ కేర్ సమర్థతను చాటి చెప్పాయి.డాక్టర్ రవీందర్ రెడ్డి పెరిగే మాట్లాడుతూ నెలలు నిండకుండా అంటే 23 నుంచి 37వారాల లోపే పుట్టే పిల్లలందరినీ 'ప్రి మెచ్యూర్ అని, 28 వారాలలోపే పుట్టే పిల్లలు 'ఎక్స్‌ట్రీమ్ ప్రి మెచ్యూర్' బేబీస్ అని అంటారు.వీళ్ళు పుడుతూనే అనారోగ్య సమస్యలు వెంట తెచ్చుకోవడంతో పాటు ఎదిగే క్రమంలో కూడా ఎన్నో రకాల సమస్యలకు లోనవుతారు. తల్లి నుండి పొందే సమృద్ధి పోషణను కోల్పోతారు. 34 వారాల కంటే ముందుగా పుట్టిన పిల్లలు నేరుగా తల్లి పాలు తీసుకోలేరు.శ్వాసకోశ, హీమోడైనమిక్ అస్థిరత, అసిడోసిస్, సెప్సిస్ తదితర అవలక్షణాలు కలిగివుంటారు. షుగర్ లెవెల్స్,శరీర ఉష్ణోగ్రతలను క్రమంలో పెట్టాలి, లేదంటే,నెలలు నిండకుండా పుట్టిన పిల్లలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుందన్నారు.అలా జరగకుండా పిల్లలను ఇంక్యుబేటర్‌లో,వార్మర్లో ఉంచి అవసరం ఉంటే వెంటిలేటర్ సహాయంతో వైద్యం అందించాల్సిన అవసరం ఉంటుందన్నారు.కొందరు పిల్లలకు మెదడులో రక్తస్రావమై బ్రెయిన్ హెమరేజ్‌కు గురయ్యే ప్రమాదమూ ఉంటుందని తెలిపారు.ఈ పిల్లలు నేరుగా తల్లుల ఫీడ్‌ను తీసుకోవడానికి అభివృద్ధి చేసే వరకు, వారికి ఎన్ఐసీయూ లోని ఫీడింగ్ ట్యూబ్ ద్వారా ఎక్స్‌ప్రెస్డ్ బ్రెస్ట్ మిల్క్ (ఈబిఎం) తాగిస్తారని అన్నారు.నెలలు నిండకుండా పిల్లలు పుట్టే అవకాశం ఉన్న గర్భిణులు ముందుగానే పిల్లలకు అందించవలసిన వైద్య సౌకర్యాలు, అనుభవజ్ఞులైన డాక్టర్స్ కలిగి ఉన్న హాస్పిటల్‌ని సంప్రదించాలన్నారు.

ప్రి మెచ్యూర్ పిల్లలకి ఆకస్మిక మరణ సిండ్రోమ్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. చాలా మంది ఇటువంటి పిల్లలు నిద్రలోనే చనిపోతారనే విషయం తెలిసిందే, అందువల్ల,అటువంటి పిల్లలని పెరిగి పెద్దయ్యే దాకా కంటికి రెప్పలాగా కాపాడుకోవాలని అన్నారు.అటువంటి పిల్లల ముందు ఇంట్లో స్మోకింగ్ చేయడాన్ని మానుకోండి అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మెడికవర్ ఆసుపత్రి ప్రీమేచ్యూరిటీపై అవగాహన పెంపొందించడంలో, నియోనేటల్ కేర్‌లో వారి అంకితభావాన్ని చాటిచెప్పిందని ప్రపంచ స్థాయి వైద్య సేవలపై ఆసుపత్రి నిబద్ధతను మరింత స్పష్టంగా తెలిపిందని వైద్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నవిత, డాక్టర్ వంశీ, డాక్టర్ రాధిక, డాక్టర్ ఎస్వి. లక్ష్మి , డాక్టర్ మధుమోహన్ రెడ్డి ,డాక్టర్ జనార్దన్ రెడ్డి ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# వేద స్పెషాలిటీ ఆయుర్వేదిక్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం

- **మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి**

**మేడిపల్లి, విశాలభారతి:**

ఆయుర్వేదం అంటే కేవలం వైద్య పద్ధతి కాదు, ఇది మన జీవనశైలిని మార్చే మార్గం అని బీఆర్ఎస్ నాయకులు జక్క వెంకట్ రెడ్డి అన్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఆయుర్వేద వైద్యం అందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన వేద స్పెషాలిటీ ఆయుర్వేదిక్ ఆసుపత్రి 4వ వార్షికోత్సవం సందర్బంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ శ్రీ సాయి నగర్ కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటు చేసిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ప్రారంభించారు.హెల్త్ క్యాంప్ లో జనరల్ మెడిసిన్స్, బీపి,మధుమేహం, ఆర్థోపెడిక్,కార్డియాలజీ, గ్యాస్ట్రో,ఎంటిరాలజీ, ఈ.ఎన్.టి పరీక్షలు మరియు 150మందికి 2000రూ,, విలువ గల BMD(Bone Mineral Density Test)lu నిర్వహించి 200మందికి ఉచిత ఆయుర్వేద మందులను పంపిణీ చేసారు.

బీఆర్ఎస్ నాయకులు జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం ద్వారా పంచకర్మ ఆయుర్వేద వైద్య పద్ధతుల గురించి తెలుసుకోవచ్చు, ఆరోగ్య సమస్యలకు పరిష్కారాలు పొందవచ్చు. ఆయుర్వేదం అనేది శరీరాన్ని, మనసును, ఆత్మను సమతుల్యం చేయడానికి సహాయపడుతుంది. నిత్యం ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడి, లేదా శక్తి తగ్గుదల వంటి సమస్యలను తగ్గించి మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు అవసరమైన ప్రత్యేకమైన చికిత్సలు, ఆయుర్వేదిక ఔషధాలు, మరియు జీవనశైలీ మార్పులు పొందగలుగుతారన్నారు.

**కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ...**

మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. పురాతన భారతీయ ఆయుర్వేద వైద్య విధానాలు, అనేక దీర్ఘకాలిక రోగాలను సైతం, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా నయం చేయగలవు. మన పూర్వీకులు వాడిన ఈ పద్ధతులను అనుసరించడం ద్వారా, మనం ఆరోగ్యంగా ఉండవచ్చు. ఇలాంటి ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఇక్కడ ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. డా. కే.అంజిరెడ్డి B.A.M.S మాట్లాడుతూ.. అనవసరంగా లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకోవడం కంటే, ఆయుర్వేద వైద్యాన్ని అవలంబించడం ద్వారా మన ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు.మన చుట్టూ ఉన్న అనేక రోగాల నుంచి ఉపశమనం పొందాలంటే, ఆయుర్వేద వైద్యాన్ని నమ్మండి. ఇది మనకు ఆరోగ్యంగా ఉండటానికి, ఆనందంగా జీవించటానికి సహాయపడుతుంది. ఈ కార్యక్రమంలో డివిజన్ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు రవీంద్ర చారి, హరిందర్ యాదవ్, రవీందర్ రెడ్డి, విజయ్,మధుసూదన్, మోహన్ రెడ్డి, రాజు,వేద హాస్పిటల్ చైర్మన్ కృష్ణ రెడ్డి వైద్యులు డా. జయచందర్, డా.ఎస్.అజయ్ దుర్గ ప్రసాద్, డా.బి.శివ, డా.విరాజిత, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే

- **అభివృద్ధి అంటే నాయకులు అభివృద్ధి చెందినట్లు కాదు**
- **గొల్లపల్లి నరేష్ కుమార్ యూత్ కాంగ్రెస్**

**అశ్వాపురం, విశాలభారతి:**



ప్రజలను మోసం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని, ఎన్నికల కోడ్ రేపు వస్తుంది తెలిసి ఎన్ని పనులకు శిలాఫలకాలు చేయించి జనాలను తప్పుదోవ పట్టించింది మీ ప్రభుత్వమే మండల యూత్ కాంగ్రెస్ గొల్లపల్లి నరేష్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ప్రజలను మోసం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. ఆనాడు తెలంగాణ కోసం దళితులకు మూడు ఎకరాలు అని చెప్పి ఎన్ని సంవత్సరాలు అయిందో ఒక్కసారి ఆ పార్టీ నాయకులు గుర్తుతెచ్చుకోవాలని, ఎన్నికల కోడ్ రేపు వస్తుందనంగా ఎన్ని పనులకు శిలాఫలకాలు చేయించి వదిలేశారు, దళితబంధు పేరుతో జనాలని తప్పుదోవ పట్టించింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని మండిపడ్డారు. కులాల పేరుతో భవనాలు కట్టిస్తామని చెప్పి తిరిగింది మీరు కాదా, నియోజకవర్గంలో ఎన్ని గ్రామాలకు డబల్ బెడ్ రూమ్ లు ఇచ్చారు ఒకసారి ఆ పార్టీ నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని, అభివృద్ధి ప్రజలకు జరిగిందో ఆ పార్టీ నాయకులకు జరిగిందో ప్రజలకే తెలుసని తెలిపారు. అందుకనే జరిగిన ఎన్నికలలో ప్రజలు 35 వేల మెజారిటీతో మిమ్మల్ని ఇంటికి పంపించారని అభివృద్ధి అంటే నాయకులు అభివృద్ధి చెందడం కాదని పోడు భూములకు మీరు చేసింది ఏంటి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎసేంట్ భూములకు పట్టాలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వంమే రహదారులు, వనరులు పాఠశాలలు అవకాశం కల్పించింది కాంగ్రెస్ పార్టీనే అని ఆయన అన్నారు.

# నైతిక విద్యతోనే సమాజాభివృద్ధి

**కోదాడ, విశాలభారతి:**



పట్టణంలోని మాస్టర్ మైండ్స్ పాఠశాలలో శనివారం ఘనంగా ఉపాధ్యాయ స్వపరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కస్పాండెంట్ పీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, నైతిక విలువతో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా టీచర్ పాత్రదారులు పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్, డీఈవో లుగా పి అన్విత, లక్ష్మీ ప్రసన్న పలువురిని ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయ పాత్రలను పోషించిన శివ వర్షిత, భార్గవి, వేదాక్షరి ,ఆకర్ష్ , అపర్ణ, రక్షిణి తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

# సినిమా

ఆదివారం,
17.11.2024
హైదరాబాద్



## పుష్ప ద రూల్ ట్రైలర్ లాంచ్ పాస్ ల కోసం పాట్నాలో భారీగా క్యూ కట్టిన అభిమానులు




ఇండియన్ సినిమాని ఏలబోతున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇండియాలో నే మెట్టమెదటి సారిగా దాదాపు 25 వేల మంది మధ్యలో పాట్నా లొ ట్రైలర్ లాంచ్ దేశంలో అన్ని రాష్ట్రాల నుండి ఐకాన్ స్టార్ అభిమానులు పాట్నాకి ట్రైలర్ లాంచ్ కొసం చేరుకుంటున్నారు. పాట్నా లో గాంధి మైధాన్ దగ్గర హోటల్స్, లాడ్జీలలొ రూమ్స్ కొసం వెయిట్ చేస్తున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అభిమానులు.. ఈ రోజు ఏర్పాట్లని, మైదానం దగ్గర అభిమానుల క్రేజ్ ని కవర్ చేసిన నేషనల్ మీడియా . ప్రపంచవ్యాప్తంగా పుష్ప గాడి రూల్ స్టార్ట్ అవ్వడానికి ఇంకా 19 రోజులు మాత్రమే ఉంది అన్న విషయం తెలిసిందే. ఎప్పుడెప్పుడా అని అటు బన్నీ అభిమానులతో పాటు మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో ఈ సినిమా నుంచి వరుస అప్‌డేట్‌లను ఇస్తున్నారు మేకర్స్. ఇప్పటికే రష్మిక మందన్నా కొత్త పోస్టర్‌తో పాటు, శ్రీలీల పోస్టర్‌ను పంచుకున్న మేకర్స్ తాజాగా ట్రైలర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ సినిమా ట్రైలర్‌ను నవంబర్ 17 (ఆదివారం)న సాయంత్రం 6.03 గంటలకు బిహార్ రాజధాని పాట్నాలోని గాంధీ మైదాన్‌లో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా పుష్ప నుంచి కొత్త పోస్టర్‌ను పంచుకుంది. అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో తెరకెక్కుతున్న ఈ మూవీని మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తుంది.

## 'కుబేర' స్పెల్‌బైండింగ్ ఫస్ట్ గ్లింప్స్



నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల మచ్ అవైటెడ్ ప్రాజెక్ట్ 'కుబేర'లో ధనుష్, నాగార్జున, రష్మిక మందన్న కంప్లీట్ డిఫరెంట్ పాత్రల్లో కనిపించబోతున్నారు. ఇటీవల విడుదలైన ఫస్‌ట్‌లుక్ పోస్టర్‌లు, క్యారెక్టర్ ఇంట్రడక్షన్ వీడియోలు ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. ఈరోజు, సూపర్ స్టార్ మహేష్ బాబు హైలీ యాంటిసిపేటెడ్ కుబేర ఫస్ట్ గ్లింప్స్ ని లాంచ్ చేశారు. ఫస్ట్ గ్లింప్స్ ని ప్రతి లీడ్ రోల్ పై క్యురియాసిటీ క్రియేట్ చేసేలా ప్రజెంట్ చేశారు. ధనుష్ స్లమ్స్ లో హంబుల్ లైఫ్ ని గడుపుతున్న వ్యక్తిగా పరిచయం అయ్యారు. ఎలాంటి పరిస్థితులు ఉన్నప్పటికీ అతని ముఖంలో ఆనందంకనిపిస్తోంది. మరోవైపు, నాగార్జున తన కుటుంబంతో ముంబైలో నివసిస్తున్న సక్సెస్ ఫుల్ మ్యాన్ గా కనిపించారు. జిమ్ సర్భ్ బిలియనీర్ బిజినెస్ మ్యాన్ గా కనిపిస్తాడు, రష్మిక మందన్న పాత్ర ఆమె మధ్యతరగతి జీవితంలో అసంతృప్తితో పోరాడుతున్నట్లు కనిపిస్తుంది, మరింత ప్రోగ్రస్ కోసం ఆరాటపడుతుంది. ప్రతి పాత్రని వారి ఎమోషనల్ కాన్ఫ్లిక్ట్ తో పోరాడుతున్నట్లు ప్రజెంట్ చేశారు, గ్లింప్స్ పవర్ ఫుల్ మూమెంట్స్ ని అందిస్తోంది, ధనుష్ సంప్రదాయ తెల్లని లుంగీ, చొక్కా ధరించి కనిపించారు. అతని ముఖంలో అసంతృప్తి నోటీస్ చేయొచ్చు. శేఖర్ కమ్ముల క్లవర్ కట్ మనకు సమాధానాల కంటే ఎక్కువ ప్రశ్నలను రేకెత్తిస్తుంది. కథను ఎక్కువగా రివిల్ చేయకుండా పాత్ర పరిచయాలు, వారి ఎమోషనల్ ఆర్క్‌లపై దృష్టి సారిస్తుంది. ధనుష్, నాగార్జున, జిమ్ సర్భ్, రష్మిక మందన్న తమదైన ఎనర్జీని తెరపైకి తెస్తున్నారు.

## 2 రోజుల్లో నయన్ లవ్ స్టోరి తెరపైకి

నెట్‌ఫ్లిక్స్ ఇండియా OTT డాక్యుమెంటరీ `బియాండ్ ది ఫెయిరీ టేల్`లో విఘ్నేష్ శివన్‌తో నయన్ ప్రేమకథను చూపిస్తున్న సంగతి తెలిసిందే. డాక్యుమెంటరీ నవంబర్ 18న నయనతార పుట్టినరోజున ప్రదర్శితమవుతుంది. ఈ ఏడాదితో నయనతార 40 ఏళ్లు పూర్తి చేసుకోనుంది. ఈ డాక్యుమెంటరీలో నయనతార వ్యక్తిగత జీవితాన్ని చూపించనున్నారు. ప్రస్తుతం ఈ డాక్యుమెంటరీ నెటిజనుల్లో చర్చగా మారింది. నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్ నుండి ఒక క్లిప్ విడుదలైన తర్వాత ప్రజల్లో ఉత్సుకత పెరిగింది. డాక్యుమెంటరీలో నయన్ వ్యక్తిగత జీవితం, భర్త విఘ్నేష్ శివన్‌తో ప్రేమ కథను చూపిస్తున్నారు. తాజాగా విడుదలైన టీజర్ ఆసక్తిని పెంచింది. నెట్‌ఫ్లిక్స్ లో విడుదలైన టీజర్ దాదాపు 4 మిలియన్ వీక్షణలు పొందింది. నయనతార ప్రస్తుతం తన డాక్యుమెంటరీని ప్రమోట్ చేసుకునే పనిలో ఉంది. ఇదే సమయంలో ఈ బ్యూటీ చీరలో కనిపించిన ఫోటోగ్రాఫ్స్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. నయన్ అల్ట్రా గ్లామరస్ ఫోజులు ఇప్పుడు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ఈ ఫోటోషూట్ వీక్షించాక నయన్ అందచందాలకు మతులు చెడిపోతున్నాయ్ అంటూ ఫ్యాన్స్ వ్యాఖ్యానిస్తున్నారు. నయన్ - విఘ్నేష్ గతంలోకి వెళితే.. 9 జూన్ 2022న మహాబలిపురంలో విఘ్నేష్- నయన్ వివాహం చేసుకున్నారు. ఈ పెళ్లికి షారూఖ్ ఖాన్, రజనీకాంత్, AR రెహమాన్ వంటి దిగ్గజాలు హాజరయ్యారు. తాజా వీడియోలో.. నయనతార మొదటిసారిగా విఘ్నేష్‌ను వేరే కోణంలో ఎలా చూసింది? అనేదానిపై హృదయాలను తాకే జ్ఞాపకాన్ని షేర్ చేసింది. పాండిచ్చేరిలో షూటింగ్ సమయంలో విజయ్ సేతుపతిని డైరెక్ట్ చేస్తున్న విఘ్నేష్ లోని ఆకర్షణ తనను మంత్రంలా తాకినట్లు గుర్తుచేసుకుంది. సడెన్‌గా విఘ్నేష్ ఒక భిన్నమైన వ్యక్తి అని గమనించినట్లు అంగీకరించింది. అతడిని అందమైన వ్యక్తి అని అభివర్ణించింది. ఫిలింమేకింగ్ లో అతడి విధానాన్ని నయనతార మెచ్చుకుంది. అదే క్లిప్‌లో విఘ్నేష్ తన దృక్పథాన్ని బయటపెట్టాడు. అతడు మొదట్లో `నయన్ మేడమ్` ప్రతిభ, వృత్తిగత నైపుణ్యాన్ని ప్రశంసించాడు. కాలక్రమేణా తమ మధ్య సంభాషణలు లోతుగా మారాయి. తమ మధ్య ప్రత్యేక సంబంధాన్ని విఘ్నేష్ -నయన్ నెమ్మదిగా గ్రహించారు. మొత్తానికి డాక్యుమెంటరీలో వారి ప్రేమకథ నిజంగా ఆశ్చర్యపరిచింది.



## సినిమాటికా ఎక్స్‌పో 2వ ఎడిషన్ ఘనంగా మొదలైంది!



ప్రపంచ ప్రఖ్యాత యానిమేషన్, విఎఫ్ఎక్స్, గేమింగ్ రంగాలకు సంబంధించిన టెక్నాలజీ, టెక్నీషియన్‌స్‌ను ఒకటే చోటికి చేర్చి సందర్శకులకు పరిచయం చేసే ఇండియాజాయ్ మరియు సినిమాటికా ఎక్స్ పో మరోసారి అలరించడానికి సిద్దమైంది. గతేడాది ఆవిష్కరించిన అంతర్జాతీయ ప్రదర్శనకు తెలుగు చలనచిత్ర పరిశ్రమ సహా పలువురు ప్రముఖుల నుంచి అనూహ్య స్పందన లభించడంతో ఈ ఏడాది సినిమాటికా ఎక్స్‌పో 2వ ఎడిషన్‌ను నవంబర్ 16, 17 తేదీలలో హెచ్.ఐ.సి.సి నోవోటెల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్నారు. తెలంగాణ ఐటి శాఖ సహకారంతో.. సినిమా, టెక్నాలజీ, సృజనాత్మకత వంటి అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రపంచ ప్రఖ్యాత విజువల్ ఎఫెక్ట్స్ టెక్నీషయన్లను, ఫిలింమేకర్లను, సోనీ-యారీ-రెడ్ తదితర టెక్నాలజీ కంపెనీలకు చెందిన ప్రతినిధులను ఒకే చోట కలుసుకోవడానికి ఈ ఎక్స్‌పో వేదిక కానుంది. 2023లో జరిగిన సినిమాటికా ఎక్స్‌పోలో టాలీవుడ్ అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున, 'కల్కి' డైరెక్టర్ నాగ్ అశ్విన్, 'బాహుబలి-ఆర్ఆర్ఆర్' సినిమాటోగ్రాఫర్ కేకే సెంథిల్ కుమార్, తెలుగు సినిమాటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పీజీ విందాతో సహా పలువురు సినీ ప్రముఖులు, టెక్నీషియన్స్ హాజరై తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ ఈవెంట్‌లో అత్యాధునిక సినిమా పరికరాలు, సాఫ్ట్‌వేర్‌లను ప్రదర్శనకు ఉంచడంతోపాటు, సెమినార్‌లు, ఇంటరాక్టివ్ సెషన్‌లు, కొత్త ఉత్పత్తులకు సంబంధించిన స్టాల్స్ అలరించనున్నాయి. సినీరంగానికి చెందిన యువ దర్శక నిర్మాతలు, విద్యార్థులు, వీఎఫ్ఎక్స్, గేమింగ్ ఇండస్ట్రీకి చెందిన వారికి ఈ ఈవెంట్ కు విచ్చేయడంతో ఎన్నో నూతన విషయాలపై అవగాహన కలుగుతుంది. ఈ ఎక్స్‌పోకు దాదాపు 30వేల మంది హాజరవ్వడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆర్జీవి మాట్లాడుతూ : ముందుగా నన్ను కార్యక్రమానికి ఆహ్వానించిన సినిమా ఆర్గనైజర్స్ అందరికీ ధన్యవాదాలు. నేను మొదలు పెట్టినప్పుడు సినిమా వేరు ప్రస్తుతం సినిమా వేరు. సినిమాకి సంబంధించిన విజువల్స్ టెక్నాలజీ ఇవన్నీ కూడా మారుతూ వచ్చాయి. సెంథిల్ చెప్పినట్టు ఇండియన్ సినిమా పెద్ద హైట్స్ చూస్తోంది. ప్రస్తుతం సందీప్ రెడ్డి వంగ లాంటి దర్శకులు కొత్తదనంతో ఇండస్ట్రీని ఏలుతున్నారు. ఈ సినిమాటిక ఎక్స్పో సినిమా మీద పాషన్ తో వచ్చే ఎంతోమందికి ఒక మంచి వర్క్ షాప్ లాంటిది. ఇది ఇంత గ్రాండ్ స్కేల్లో ఆర్గనైజ్ చేస్తున్న టీం కి అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు.



## భైరతి రణగల్ త్వరలో తెలుగులో విడుదల

కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ మరో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. ఆయన హీరోగా నటించిన "భైరతి రణగల్" సినిమా ఈ రోజు థియేటర్స్ లోకి వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమాకు భారీ ఓపెనింగ్స్ వస్తున్నాయి. సూపర్ హిట్ మూవీ "మఫ్తీ"కి ప్రీక్వెల్ గా టాలెంటెడ్ డైరెక్టర్ నర్తన్ ఈ చిత్రాన్ని రూపొందించారు. గీతా పిక్చర్స్ బ్యానర్ పై గీతా శివరాజ్ కుమార్ భైరతి రణగల్ చిత్రాన్ని నిర్మించారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ రిలీజ్ తో తెలుగు ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సంతోషంలో శివరాజ్ కుమార్ అభిమానులు సినిమాలోని ఆయన మేకోవర్ తో థియేటర్స్ వద్ద సందడి చేస్తున్నారు. "భైరతి రణగల్" చిత్రంలో ఇతర కీలక పాత్రల్లో రాహుల్ బోస్, నానా పటేకర్, రుక్మిణి వసంత్, అవినాష్, యోగి బాబు, దేవరాజ్ నటించారు. తెలుగులోనూ పలు క్రేజీ ప్రాజెక్ట్స్ లో నటిస్తున్న శివరాజ్ కుమార్..."భైరతి రణగల్" మూవీతో ఇక్కడా మంచి విజయాన్ని అందుకోబోతున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.